
# గాజా మృత్యుఘోష

**50 వేలు దాటిన మరణాలు**



2


# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 24 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 351 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





2

## రుషికొండ బీచ్‌కు మళ్లీ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్

# సొంత గడ్డపై సన్‌రైజర్స్ ఘన విజయం

**ఐపీఎల్ చరిత్రలో మరో రికార్డు**

హైదరాబాద్ మార్చి 23 (నిఘా న్యూస్): ఐపీఎల్ 2025 రెండవ మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. తొలి మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సొంత గడ్డపై రాజస్థాన్ రాయల్స్ ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఆరు వికెట్లకు 286 పరుగులు చేసింది. 287 లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాజస్థాన్ 242 పరుగులకే పరిమితమైంది. 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసి ఓటమి పాలైంది. ధ్రువ్ జురేల్, సంజుశాంసన్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శుభమ్ దూబే, హిట్ మేయర్ చివరి వరకూ ప్రయత్నించారు. 287 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్.. షమి వేసిన తొలి ఓవర్‌లో 16 పరుగులు సాధించింది. సిమర్‌జీత్ సింగ్ బౌలింగ్‌లో అభినవ్ మనోహర్‌కు ..మిగతా 2లో





## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నిజస్వరూపం బహిర్గతం

**తెలంగాణలో డీలిమిటేషన్ వివాదం.. కిషన్ రెడ్డి ఆరోపణలు**

**తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు**

**దక్షిణ భారత అభివృద్ధిపై బీజేపీ దృక్పథం**

హైదరాబాద్ మార్చి 23 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసంగంలో కీలక అంశాలు వెలువడ్డాయి. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో ఈ రెండు పార్టీలు పోటీపడి మాట్లాడిన తీరు, దేశంలో లేని సమస్యను సృష్టించి బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేయడం, వారి అసలు ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేసిందని ..మిగతా 2లో



# నేను కేసీఆర్ అంత మంచోడిని కాదు

## ఎవ్వర్నీ వదిలిపెట్టను: కేటీఆర్

- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్
- సన్నాహక సమావేశాన్ని చూస్తే బీఆర్ఎస్ బలం అర్థమైతుంది
- గత 15 నెలలుగా అధికార పార్టీకి ముచ్చెమటలు
- భూమికి జానెడున్నోడు కూడా ఎగిరెగిరి పడుతున్నాడు
- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే
- ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు కదిలి రావాలి
- కరీంనగర్ బీఆర్ఎస్ సన్నాహక సభలో కేటీఆర్

కరీంనగర్, మార్చి 23 (నిఘా న్యూస్): తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి కేటీఆర్. కరీంనగర్ బీఆర్ఎస్ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. 'ఇవాళ సన్నాహక సమావేశాన్ని చూస్తే బీఆర్ఎస్ ఎంత బలంగా ఉందో అర్థమైతుంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్. తెలంగాణ సెంటిమెంట్ లేదన్న రోజున కేసీఆర్‌ను 2 లక్షల మెజారిటీతో గెలిపించి వాదాన్ని నిలబెట్టిన గడ్డ కరీంనగర్. గత పదిహేను నెలలుగా అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్షం బీఆర్ఎస్. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపమన్న నాయకుడు కేసీఆర్. ఇవాళ భూమికి జానెడున్నోడు కూడా ఎగిరెగిరి పడుతున్నాడు. వానపాములు బుసలు కొడుతున్నై, గ్రామసింహాలు సింహాలనుకుంటున్నై. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. బీజేపీ 1992లోనే ఒక్క ఓటు పేరు, రెండు రాష్ట్రాల పేరిట మోసం చేసింది. కాంగ్రెస్ మోసాలు చేస్తూనే ఉంటుంది ఇవాళ ఏం రైతును కదిలించినా కన్నీళ్లే వస్తున్నాయి. ఇవాళ రైతులకు కేసీఆర్ గుర్తుకొస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీ, ..మిగతా 2లో



2

## బీదర్‌లో కేసీఆర్‌కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్

**బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్**

## కేంద్రమంత్రిగా ఉండి పనికిమాలిన మాటలు మాట్లాడకు

అప్పుడు కర్ణాటకలో మీరే అధికారంలో ఉన్నారు కదా.. విచారణ చేయండి?: కేటీఆర్ బండి సంజయ్‌కు కౌంటర్

2

## తెల్ల రేషన్‌కార్డుదారులకు ఏప్రిల్ నుంచి సన్న బియ్యం


**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం**


**నల్లగొండ అభివృద్ధిపై బీఆర్ఎస్ వైఫల్యం - కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**సన్న బియ్యం పంపిణీ, నల్లగొండ కాంగ్రెస్ భవిష్యత్‌పై మంత్రుల కీలక ప్రకటన**

సూర్యాపేట, మార్చి 23 (నిఘా న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ వద్ద మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణలో సన్న బియ్యం ..మిగతా 2లో



## ఆర్టీసీ బస్సు-కారు ఢీ



**ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి**

**సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం**

చివ్వెంల, మార్చి 23 (నిఘా న్యూస్): సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన చివ్వెంల మండలం బీబీగూడెం వద్ద చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు- కారు ఢీకొని దంపతులు, ఎనిమిదేళ్ల కుమార్తె ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. తీవ్ర గాయాల పాలైన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ..మిగతా 2లో



## మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు

**స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ.2.20 కోట్ల వసూలు**

**రెండో నిందితుడిగా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా**

**రజిని వాటా రూ.2 కోట్లు**

**ఆమె మరిది గోపి, జాషువాలకు చెరో రూ.10 లక్షలు**

**వైకాపా హయాంలో దందా**

అమరావతి, మార్చి 23 (నిఘా న్యూస్): జగన్ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమాన్యాన్ని విజిలెన్స్ తనిఖీల ముసుగులో బెదిరించి.. రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేశారనే అభియోగంపై వైకాపా నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని, అప్పటి గుంటూరు ఆర్‌వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. లంచం తీసుకోవటం, అనుచిత లబ్ధి కలిగించటం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్లు వర్తింపజేస్తూ కేసు పెట్టింది. ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి ..మిగతా 2లో



## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నిజస్వరూపం బహిర్గతం


మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. డీలిమిటేషన్ అంశంపై ఇప్పటివరకు పార్లమెంట్‌లో కానీ, కేబినెట్‌లో కానీ ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టంగా తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందన్న తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడులో డీఎంకే పాలన అవినీతితో నిండిపోయిందని, స్టాలిన్ కుటుంబ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను దాచిపెట్టేందుకు డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.

భారతీయ జనతా పార్టీ దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా అదే విధంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ దక్షిణాదిలో బలపడకూడదన్న కుట్రతో కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు కలసి దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల పట్ల తమ విధేయతను నిరూపించుకున్న బీజేపీ, రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా వివక్ష లేకుండా అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన గురించి చట్ట ప్రక్రియ చాలా స్పష్టమైనదని, ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాల్సి ఉంటుందని, ఆ తర్వాతే చర్చలు, నిర్ణయాలు తీసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కలిసి డీలిమిటేషన్ అంశాన్ని కేంద్రంపై దుష్ప్రచారానికి వాడుకోవడం తగదని పేర్కొన్నారు.

గత పదిన్నరేళ్లుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, సమర్థవంతమైన పరిపాలనతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## సొంత గడ్డపై సన్‌రైజర్స్ ఘన విజయం

మొదటి పేజీ తరువాయి...

క్యాచ్ ఇచ్చి యశస్వి జైస్వాల్ (1) వెనుదిరిగాడు. కెప్టెన్ రియాన్‌పరాగ్ (4) కూడా సిమర్‌జీత్ సింగ్ చేతిలో ఔట్ అయ్యాడు. ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీశాడు సిమర్‌జీత్. మహమ్మద్ షమీ చేతి బౌలింగ్‌లో నితీశ్ రాణా (11) పెవిలియన్‌కు చేరుకున్నాడు. అనంతరం ధ్రువ్ జురేల్, సంజుశాంసన్ మంచి భాగస్వామ్యం కొనసాగించారు. రాజస్థాన్ రాయల్స్ వెంటవెంటనే రెండు వికెట్లు కోల్పోయింది. హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి సంజు శాంసన్ (66) పెవిలియన్ బాటపట్టాడు. ఆడం జంపా బౌలింగ్‌లో ధ్రువ్ జురేల్ (70) ఔట్ అయ్యాడు. శుభమ్ దూబే (34), హిట్ మేయర్ (42) అద్భుతంగా రాణించిన ఫలితం లేకుండా పోయింది.

### ఫస్ట్ ఇన్నింగ్స్‌లో..

హైదరాబాద్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ (67), ఇషాన్ కిషన్ (106) విధ్వంసం సృష్టించారు. హెడ్ 21 బంతుల్లో అర్ధ శతకం అందుకోగా.. ఇషాన్ 45 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. హెన్రిచ్ క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) కూడా క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 3, మహీశ్ తీక్షణ 2, సందీప్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ నాలుగు ఓవర్లలో ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో చరిత్రలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు.

మరోవైపు.. సిమర్జీత్ సింగ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ షమీ(1), ఆడమ్ జంపా(1), హర్షల్ పటేల్ (2) చొప్పున వికెట్లు తీశారు. కాగా.. ఈ మ్యాచ్ కొత్త రికార్డు నమోదైంది. సన్‌రైజర్స్ చేసిన 286 పరుగులు ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోరు. ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు కూడా ఎస్ఆర్‌హెచ్‌దే. గత ఏడాది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఆ జట్టు మూడు వికెట్లకు 287 పరుగులు చేసింది. మరోసారి తన రికార్డును తీనే బద్దలు గొట్టింది సన్‌రైజర్స్ హైదరాబాద్.

## గాజా మృత్యుఘోష

### 50 వేలు దాటిన మరణాలు

**గాజా, మార్చి 23 (నిఘా న్యూస్):** ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 1.13లక్షల మంది గాయపడినట్లు తెలిపింది. ఇటీవల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వారం వ్యవధిలోనే మళ్లీ దాడులు మొదలు కాగా.. వీటిలో దాదాపు 673 మంది చనిపోయారు. అయితే, మొత్తం మరణించిన వారిలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై గాజా ఆరోగ్యశాఖ స్పష్టత ఇవ్వలేదు. అయితే, ఇజ్రాయెల్ మాత్రం దాదాపు 20వేల మంది మిలిటెంట్లను చంపినట్లు పేర్కొంది.

కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మళ్లీ దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్.. తాజాగా దక్షిణ గాజాపై భీకర దాడులకు పాల్పడుతోంది. శనివారం రాత్రి జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ రాజకీయ నేత సహా పలువురు మహిళలు, చిన్నారులు చనిపోయారు. రఫా నగరాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటికే ఆదేశించింది. దీంతో పాలస్తీనావాసులు తమ సామగ్రిని పట్టుకొని దుమ్ము రోడ్లపై బారులు తీరిన పరిస్థితి కనిపించింది.

## తెల్ల రేషన్‌కార్డుదారులకు

# ఏప్రిల్ నుంచి సన్న బియ్యం



మొదటి పేజీ తరువాయి...

పంపిణీ, నల్లగొండ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు, కాంగ్రెస్ భవిష్యత్ లక్ష్యాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏప్రిల్ నెల నుండి సన్న బియ్యం అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా హుజూర్ నగర్ నుండే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరాం," అని తెలిపారు.

తెలంగాణలో 84% మందికి సన్న బియ్యం అందించనున్నామని, ఇది మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటి, ప్రజల కడుపు నింపే ప్రణాళికను కార్యరూపం దిద్దుతున్నామని ఆయన తెలిపారు. సివిల్ సప్లై శాఖ మంత్రిగా ఇది నాకు గర్వకారణమని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ప్రభుత్వం కాలంలో తెలంగాణకు రావాల్సిన వాటా పూర్తిగా రాబట్టలేకపోయారని విమర్శించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కానీ, కొత్త ప్రభుత్వం ఈ విషయంలో రాజీపడదు," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని ఆరోపించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పరిపాలనలో నల్లగొండ జిల్లా తీవ్రంగా నష్టపోయింది. అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలే వారికెక్కువ." "ఏపీ జలదోపిడిని ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థంగా అడ్డుకున్నారు." "10 ఏళ్లు మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డికి SLBC ఎక్కడ ఉందో తెలుసా?" అని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు మొహం చూపించబోరని వెంకట రెడ్డి తేల్చి చెప్పారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రికార్డు స్థాయిలో మెజారిటీతో గెలుస్తుంది," అని ధీమా వ్యక్తం చేశారు. SLBC ప్రాజెక్టు అభివృద్ధిపై గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ, "నేను, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి SLBC ప్రాజెక్ట్ పూర్తి చేయాలని గత ప్రభుత్వాన్ని వేడుకున్నా, కానీ బీఆర్ఎస్ కనికరించలేదు" అని పేర్కొన్నారు. SLBC సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ, "ఈ ప్రమాదం మాకు చాలా బాధను కలిగించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.

## బీదర్‌లో కేసీఆర్‌కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్

### బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్

**కరీంనగర్: మార్చి 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్‌ను నడిపించాడని.. ఆ దొంగ నోట్లు పంచే బీఆర్ఎస్ ఎన్నికల్లో గెల్చిందని ఆరోపించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ఆదివారం కరీంనగర్లో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు శనివారం చెన్నైలో భేటీ కావడంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. దేశానికి ఎక్కువ ఆదాయం దక్షిణాది రాష్ట్రాల నుంచే వెళ్తుందని.. అలాంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్లో కేంద్రం ఎలా అన్యాయం చేస్తోందని దక్షిణాది రాష్ట్రాలు మాట్లాడుతున్నాయి.. అసలు దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉన్నాయి.. అలా అని ఆ రాష్ట్రాలకు వాటా అక్కర్లేదా..? అని నిలదీశారు. డీలిమిటేషన్ పేరుతో లిక్కర్ దొంగలంతా ఒకే చోట చేరి దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు.. ఇప్పటికే రుణమాఫీ పూర్తయ్యిందని మంత్రి ప్రకటించడం సిగ్గు చేటని విమర్శించారు. టీచర్లారా.. మీ భవిష్యత్ కోసం తపస్‌లో చేరండని.. తపస్ పక్షాన ఉద్యమాలను ఉద్ధృతం చేయండని పిలుపునిచ్చారు. మీ ఉద్యోగాలు పోతే.. బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు.

## కేంద్రమంత్రిగా ఉండి పనికిమాలిన మాటలు మాట్లాడకు

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ జిల్లాలో కేంద్రమంత్రి బండి సంజయ్ చేసి న దొంగనోట్ల ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ తాము దొంగనోట్లను ముద్రించారని ఆరోపించడం విచిత్రమని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ ఆరోపణలపై స్పందించిన కేటీఆర్, "మీరు కేంద్రమంత్రిగా ఉండి మమ్మల్ని దొంగలు అంటారు. అయితే, అప్పుడు కర్ణాటకలో మీరే అధికారంలో ఉన్నారు కదా? దర్యాప్తు చేసి నిజాలు బయటపెట్టాల్సింది మీరే!" అని వ్యాఖ్యానించారు. నిరాధార ఆరోపణలు చేయడం బీజేపీ నేతలకు అలవా టైపోయిందని ఆరోపించారు. దేశంలో జనాభా ప్రాతిపది కన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ (డీలిమిటేషన్) చేపట్టకూడదన్నదే తమ పార్టీ యొక్క స్పష్టమైన డిమాండని కేటీఆర్ తెలిపారు. "దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అందుకే, ఈ సమస్యను చర్చించేందుకు దక్షిణాది రాష్ట్రాల సదస్సుకు హాజరయ్యాం," అని వివరించారు.

బీజేపీ అసలు ముసుగును తొలగించేందుకు, దక్షిణాది రాష్ట్రాలను ఏకతాటిపైకి తేవాలని తమ పార్టీ ప్రయత్నిస్తోం దని కేటీఆర్ పేర్కొన్నారు. "పార్లమెంట్ కొత్త భవనంలో అన్ని సీట్లను లెక్క ప్రకారం ఏర్పాటు చేశారు. కానీ, అసలు సమస్య ఏమిటంటే, బీజేపీ ఉత్తరాదిలో, ముఖ్యంగా అస్సాం, జమ్ముకాశ్మీర్‌లో సీట్లు పెంచుతూనే ఉంది. అయితే, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎందుకు పెంచడం లేదు?" అని ప్రశ్నించారు.

దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడటం రాజకీయాలకతీతంగా చూడాలని కేటీఆర్ పేర్కొన్నారు. "ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే విషయమే కాదు. ముందుగా మనం భారతీయులం. దక్షిణాదికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది," అని ఆయన స్పష్టం చేశారు.





## నేను కేసీఆర్ అంత మంచోడిని కాదు

మొదటి పేజీ తరువాయి...

అణిచివేత రాజ్యం. నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు. మనకు సమయం వస్తుంది. అప్పుడు అన్ని లెక్కలు తేలుస్తాం. విదేశాల్లో దాక్కున్నా పట్టుకొస్తాం. ఈ ప్రభుత్వం 5 డీఏలు బాకీ ఉంది. 16 నెలల్లో 6 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని యువత బాధ పడుతోంది. ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందాం. ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలి. దక్షిణ భారతానికి నష్టం వాటిల్లబోతోందని తమిళనాడు సదస్సు నిర్వహించింది. కుటుంబ నియంత్రణ పాటించినందుకు మనకు ఉత్తరాది నాయకులు ప్రాతినిధ్యం తగ్గించి దక్షిణాదిని చిన్నచూపు చూస్తున్నాయి. ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోంది. అయోధ్య తలంబ్రాల పేరిట సెంటిమెంట్ పూసారు. అవి అయోధ్య వి కావు, ఉత్తివే. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ని ఏదడిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదు. బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్ఎస్ నాయకులే కట్టారు. పదేళ్లలో కడుపులో సల్ల కదలకుండా చూసుకున్నాడు కేసీఆర్. తెలంగాణాలో దోచి ఢిల్లీకి కట్టబెడుతున్నారు. బీఆర్ఎస్ మీద ద్వేషం, అసూయ, ఆశ అనే అంశాలను ప్రయోగించి దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం'అని పిలుపునిచ్చారు.



## రుషికొండ బీచ్‌కు మళ్లీ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్

**హైదరాబాద్ మార్చి 23 (నిఘా న్యూస్):** రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. బీచ్ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్‌గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందిస్తుంది. ఇటీవల పలు కారణాలతో రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును తాత్కాలికంగా ఉపసంహరించారు. విశాఖ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు లభించింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను పునరుద్ధరిస్తున్నట్టు బ్లూఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ వెల్లడించారు. బ్లూ ఫ్లాగ్ జ్యూరీ సభ్యులు అజయ్ సక్సేనాతో కలిసి రెండు రోజుల క్రితం బీచ్‌ను సందర్శించిన ఆయన.. రుషికొండ బీచ్‌లో సదుపాయాలను పరిశీలించారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ గత నెలలో విత్‌డ్రా చేసుకున్న గుర్తింపును పునరుద్ధరిస్తూ దానికి సంబంధించిన జెండాను విశాఖ కలెక్టర్ ప్రసాద్‌కు అందజేశారు. భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ లాంటి అంశాలను ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని పర్యాటక శాఖ అధికారులకు బ్లూఫ్లాగ్ ఇండియా బృందం సూచించింది. బీచ్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందనే ఫిర్యాదులతో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ కొన్ని రోజుల క్రితం రద్దు చేసింది. దాంతో.. కొందరు అధికారులపై ఏపీ ప్రభుత్వం బదిలీ వేటు కూడా వేసింది. అధికారుల మధ్య సమన్వయం లోపంతోనే బ్లూ ఫ్లాగ్ హోదా కోల్పోయినట్లు అంచనాకు వచ్చింది. బీచ్‌లో పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వహించినట్లు గుర్తించి.. పలువురు అధికారులను బాధ్యతల నుంచి తప్పించింది. విశాఖ రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు ఉపసంహరణపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే.. కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రుషికొండ బీచ్‌ను సందర్శించి.. వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. మళ్లీ బ్లూ ఫ్లాగ్ హోదా దక్కించుకునేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. దానికి అనుగుణంగానే.. రుషికొండ బీచ్‌లో పర్యావరణ పరిరక్షణ, నీటి నాణ్యత, భద్రత, మౌలిక సదుపాయాల్లో లోపాలను అధికారులు సవరించడంతో.. రుషికొండ బీచ్‌కు మళ్లీ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చింది.

## ఆర్టీసీ బస్సు-కారు ఢీ

మొదటి పేజీ తరువాయి...

సమాచారం. మృతులను గడ్డం రవీందర్, రేణుక, రితిక(8)గా గుర్తించారు.ఖమ్మం నుంచి సూర్యాపేట వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న కారు పరస్పరం ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. పెద్ద శబ్దం రావడంతో హుటాహుటిన స్థానికులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు. బస్సు, కారు వేగంగా రావడం, మలుపు తీసుకొనే క్రమంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జయింది. కారు వెనుక భాగంలో కూర్చొన్న రేణుక, రితిక.. డ్రైవర్ పక్కన కూర్చొన్న రవీందర్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. పోలీసులు ఘటనా స్థలంలో మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. అయితే, కారు వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? బస్సు వేగంగా రావడం వల్లా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు

మొదటి పేజీ తరువాయి...

పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. ఈ బెదిరింపులు, అక్రమ వసూళ్లపై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆయన సిఫార్సు మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేయించారు. ఆధారాలు లభించటంతో శనివారం కేసు నమోదు చేశారు. అందులోని ప్రధానాంశాలివి.

'2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు.

### విజిలెన్స్ తనిఖీలతో జాషువా హడావుడి

ఆ తర్వాత 6 రోజులకే సెప్టెంబరు 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ తనిఖీల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకి సమర్పించలేదు. అప్పట్లో ఈ తనిఖీల్లో పాల్గొన్న మిగతా అధికారులను ఏసీబీ విచారించగా.. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని, తర్వాత విచారణ ఏమైందో కూడా తెలీదని వాంగ్మూలాలిచ్చారు.

రూ.50 కోట్ల జరిమానా చెల్లించాలంటూ బెదిరింపులు

స్టోన్‌క్రషర్‌లో తనిఖీలు జరిపిన నెల రోజుల తర్వాత జాషువా.. దాని యజమానులకు ఫోన్ చేశారు. వెంటనే విడదల రజినిని కలవాలని.. లేకపోతే రూ.50 కోట్లు జరిమానా విధించటంతో పాటు క్రషర్‌ను మూయించేస్తానని బెదిరించారు. దీంతో వారు రజినిని కలిశారు. ఆమె ఆదేశాల మేరకు పీఏ రామకృష్ణతో భేటీ కాగా ఆయన రూ.5 కోట్లు ఇవ్వాల్సిందేనని మరోమారు డిమాండు చేశారు. కొన్నాళ్ల తర్వాత జాషువా మరోసారి క్రషర్ యజమానులను తన కార్యాలయానికి పిలిపించుకుని, త్వరగా సెటిల్ చేసుకోవాలని హెచ్చరించారు.

ఆయన నుంచి ఒత్తిడి పెరగడంతో స్టోన్‌క్రషర్ యజమానులు రజిని ఆదేశాల మేరకు.. 2021 ఏప్రిల్ 4వ తేదీ రాత్రి ఆమె మరిది విడదల గోపిని పురుషోత్తపట్నంలోని ఆయన నివాసంలో కలిసి రూ.2 కోట్లు ఇచ్చారు. అదే రోజు గుంటూరులో జాషువాకు రూ.10 లక్షలు, గోపిని కలిసి మరో రూ.10 లక్షలు చెల్లించారు. విడదల రజిని ఆదేశాల మేరకే తాము తనిఖీలు చేపట్టినట్లు జాషువా చెప్పారు. డబ్బులిచ్చినట్లు ఎవరికైనా చెబితే క్రిమినల్ కేసులు పెట్టి, వ్యాపారం మూయించేస్తామని బెదిరించారని యజమానులు చెప్పారు' అని ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

# తాను ఓడిన దానికన్నా.. చంద్రబాబు గెలిచాడని బాధపడుతున్న కేసీఆర్

### టీడీపీ నేత ముద్రగడ వంశీ



**ఇల్లందు, మార్చి 23 (నిఘా న్యూస్):** ఈరోజు ఇల్లందు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, ఇల్లందు టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో తాను నిలదొక్కు కోవాలనుకున్న ప్రతిసారి చంద్రబాబు నాయుడు పై. తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం కేసీఆర్ కు సర్వసాధారణమైందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం పేరుతో పదేళ్లు పాలించారు చాలదా. మళ్లీ తెలంగాణ ఉద్యమం చెయ్యాలనడం విడ్డూరంగా ఉందన్నారు,బిఆర్ఎస్ కష్టాల్లో ఉన్నప్పుడు టిడిపి పార్టీని తిట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడలేని కెసిఆర్. తెలంగాణలో తెలుగుదేశం పుట్టిందని పుట్టిన తెలంగాణలో తెలుగుదేశానికి పాలించే హక్కు లేదా అంటూ ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ ఇతర రాష్ట్రలో పని చేసే హక్కు ఉంటుంది కానీ తెలుగుదేశం పార్టీకి ఆ హక్కు ఉండదా. అయినా ప్రతి విషయానికి చంద్రబాబు పేరు తీయకుండా కెసిఆర్ కి నిద్ర పట్టదా అని అన్నారు. తెలంగాణ వాదంతో పది సంవత్సరాల తెలంగాణను పాలించి ఇది జాతీయ పార్టీ అని బిఆర్ఎస్ నామకరణం చేసి ఆంధ్రాలో అధ్యక్షుని ప్రకటించారు.అలాగే మహారాష్ట్రలో పార్టీ స్థాపించి అక్కడ ఎన్నికల్లో పోటీ కూడా చేసిందన్నారు. తెలంగాణ వాదంతో మీరు ఏ రాష్ట్రానికి అయినా వెళ్ళవచ్చు కానీ ఇక్కడ పుట్టిన తెలుగుదేశం పార్టీ మాత్రం తెలంగాణ లో ఉండొద్దు అన్న దురాలోచన మానుకుంటే చాలా మంచిది అన్నారు.తెలంగాణ ఉద్యమంతో మీ సమయం అయిపోయిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ వాదాన్ని అడ్డు పెట్టుకోవద్దంటూ ఆగ్రహించారు.ప్రజలు మీకు ఇచ్చిన పది సంవత్సరాలలో తెలంగాణకు వరగ పెట్టిందేమీ లేదన్నారు. ప్రతిసారి మీరు మీ పార్టీ కష్టాలో ఉంటే మొదట గుర్తుకు వచ్చేది చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీనా ఖబడ్దార్. రాష్ట్రం అందరిదీ ఇక్కడ ఎవరైనా ఉండొచ్చు ఎవరైనా వెళ్లొచ్చు ఇది రాజ్యాంగ హక్కు రాజ్యగన్ని కాదనే హక్కు ఈ సమాజంలో ఎవరికి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు దాసరి గోపాలకృష్ణ, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, హరిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

### ఎమ్మెల్యేను కలిసిన రామంతపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు



**హబ్సిగూడ, మార్చి 23 (నిఘా న్యూస్):** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక రామంతపూర్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కొంపెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ లను కలిసి ఘనంగా సత్కరించారు కలిసి ఘనంగా సత్కరించారు. రామంతపూర్ హబ్సిగూడ డివిజన్లో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ప్రతిదులు కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పీసరి శంకర్ కల్మకాళ్ళ లింగం, కటికల చంద్రకాంత్, గాజుల ప్రవీణ్ కుమార్, కొరిమి దినేష్, గాజుల సురేష్ ,కొంపల్లి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటలను కలిసిన చిలుకానగర్ బిజెపి నేతలు



**చిలుకా నగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ చిలుకా నగర్ డివిజన్ శాఖకు నూతన అధ్యక్షులుగా దప్పు దత్తసాయి ఎన్నికైన సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల, బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డిని చిల్కానగర్ డివిజన్ నాయకులు కలిశారు. దత్తసాయి ఆధ్వర్యంలో బిజెపి చిల్కానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు వీరారెడ్డి , గోనె అంజయ్య , కంచర్ల భరత్ రెడ్డి లతో కలసి వందలాది నాయకులు, కార్యకర్తలతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కలసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ దత్తసాయిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి సైతం గౌరవం దక్కేంది కేవలం బిజెపి పార్టీలో మాత్రమే అని పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుడి సారథ్యంలో డివిజన్ లోని ప్రజాసమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని అందుకు నావంతు సపోర్ట్ ఉంటుందని ఎల్లప్పుడూ అటు ప్రజలకు ఇటు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పైడిపాల సాయిలు, అడెపు అంజయ్య, రాయల సతీష్, తన్నీరు కొండల్ రావు, కావాలి నర్సింహ్మా, సీకూరి కృష్ణ ముదిరాజ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, బి.రామరాజు, వెంకటేష్ యాదవ్, యం. మమత, ప్రభావతి, కవిత, సునీత, ఎక్కలదేవి నర్సింహ్మలు, పోనబోయిన సుధాకర్, తెలంగాణ సంపత్, రాచకొండ శివకుమార్, పెరుమాళ్ శివ కుమార్, శ్రీనివాస్ చారి, రామకృష్ణ గౌడ్, కేశవులు, సుమన్ నాయక్, సామల కృష్ణ, నందు, తమ్మల సాయి, పాస్తం సురేష్, శేఖర్ అన్న, సబ్బని సత్యనారాయణ, రేషం మనోజ్, నాంపల్లి అశోక్ ప్రజాపతి, నాయిని మనీష్, సంతోష్ బాబు, శ్రీకాంత్, వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే



**పలమనేరు, మార్చి 23 (నిఘా న్యూస్):** పలమనేరు బారసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్.భాస్కర్ ను పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి ఆయన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఎల్.భాస్కర్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, గౌరవ అధ్యక్షులు కె. లక్ష్మీపతి, చంద్రశేఖర్, సహ కార్యదర్శి జి. ఆర్. రవి, సీనియర్ న్యాయవాదులు భగీరథ కుప్పరాజు,ఎస్.రెడ్డెప్పశెట్టి, రాజా రెడ్డి, కె.జగదీశ్, ఎస్.లక్ష్మణ్ రెడ్డి, ఇ.కృష్ణ, ఎన్.నారాయణ రెడ్డి, పి.ఆర్.లోకేష్, బి.గిరీష్, రాజు, రాజీవ్ గాంధీ, రాజశేఖర్, సుబ్బారామయ్య, సంధ్య, పుష్పాంజలి, చాందిని పలువురు న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సొలార్ ఫ్యానళ్ల ఏర్పాటుతో ప్రయోజనాలు

### కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** విద్యుత్ ఉత్పత్తి కోసం సొలార్ ఫ్యానళ్ల ఏర్పాటుతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తితో వినియోగదారులకు లాభదాయకంగా కూడా ఉంటుందన్నారు. ఉప్పల్ డివిజన్ గణేష్ నగర్లోని అపురూప జగపతి హైట్స్ లో ఏర్పాటు చేసిన చేసిన సొలార్ ఫ్యానళ్లను కార్పొరేటర్ ప్రారంభించారు. స్వచ్ఛందంగా సొలార్ ఫ్యానళ్లను అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడాన్ని ఈ సందర్భంగా కార్పొరేటర్ అభినందించారు. సొలార్ ఫ్యానళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. కార్యక్రమంలో అపురూప జగపతి హైట్స్ అధ్యక్షులు సుబ్బలక్ష్మి భాస్కర్ సాయి పవన్ శంకర్ ప్రవీణ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఞ-

## ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక



**పెబ్బేరు, మార్చి 23 (నిఘా న్యూస్):** పెబ్బేరు లోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో 2006-07 పదవ తరగతి పూర్తిచేసుకుని నేటికీ 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతులోని పూర్వ విద్యార్థులందరూ కలిసి పెబ్బేరులోని సహారా ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోన్నారు. 2006-07 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరు కలుసుకుని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకొని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2006 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేసుకోవడం జరిగింది. అనంతరం పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకుని సుఖసంతోషాలను మెమరీ వేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, బాలరాజ్, ఎల్.రాజశేఖర్,వెంకటేష్,సూర్య కర్ణ,రాఘవేందర్ గౌడ్, శాంతన్న, సరస్వతి,సునీత పూర్వ విద్యార్థులు ప్రవీణ్ కుమార్, రామస్వామి, భాను ప్రకాష్, ఎల్లయ్య, మల్లికార్జున్, శివకుమార్, రమేష్, రఘువర్ధన్,మేఘన,జ్యోతి,గౌతమి,నాగలక్ష్మి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

### చంద్రగిరిలో జనసేన భారీ స్కూటర్ ర్యాలీ



**చంద్రగిరి, మార్చి 23 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ లు ప్రారంభించారు. ఆదివారం నాగాలమ్మ క్రాస్ నుంచి బైక్ ర్యాలీగా ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు బయలుదేరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తపేటలోని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన తరువాత కార్యాలయాన్ని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ పాౖరంభించారు. చంద్రగిరిలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి కుల,మతాలకు అతీతంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. రానున్న స్థానిక సంస్థల నాటికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ బలపడి అన్ని ఎన్నికల్లో పోటీకి నాయకులు సిద్ధం కావాలని ఆయన కోరారు. కూటమిలో ఉన్నందున తెలుగుదేశం పార్టీ, బిజేపిలను కలుపుకుని సమన్వయంతో ముందుకు పోవాలని ఆయన సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం ప్రారంభించుకోవడం శుభపరిణామమని కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చెప్పారు. జనసేన బలోపేతం జనశ్రేణుల ముందున్న లక్ష్యమని ఆయన తెలిపారు. అధికారమే పరమావధిగా కాకుండా ఆశయాల సాధనకే పవన్ కళ్యాణ్ పార్టీని ఏర్పాటు చేశారని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జనశ్రేణులు కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్డీఏ ప్రభుత్వాలు కేంద్రంలో రాష్ట్రంలో ఏర్పాటు కావడానికి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే కారణమని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసమే పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జీ దేవర మనోహర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జనసైనికులు తమ వంతు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉన్నందున అధికారులు కూటమి పార్టీ నేతలను గౌరవించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, ఆకేపాటి సుభాషిణి, రాజారెడ్డి,టిడిపి నాయకులు దొడ్ల కరుణాకర్ రెడ్డి, బిజేపి నియోజకవర్గ ఇన్చార్జీ మెడసాని పురుషోత్తం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గౌరీ శంకర నాట్యాలాయ గురువు కేదార్నాథ్ పెరవలి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా శ్లోకాలు, బ్రహ్మాంజలి, జతిస్వరం, వినాయక కౌతం, మామవతు శ్రీ సరస్వతి,భావములోన, కొలువైతివారంగా సాయి, శివాష్టకం, ఆనంద తాండవం, అమృత మధనం అంశాలను కళాకారులూ సహస్ర, అధ్య, అవంతి, అనుజా, శ్రీలేఖ, సమయామి, మోక్షిత, సర్వజ్ఞ, హయతి, శాన్వి, తపస్య, సాహితి ధృతి మొదలైన వారు ప్రదర్శించారు.

## భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ వర్ధంతి వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత జాతి విముక్తి కోసం అతిపిన్న వయసులోనే స్వాతంత్ర సంగ్రామంలో ఉరి తాడును ముద్దాడిన విప్లవ యువ కిశోరాలు సర్దార్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి వేడుకలను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యువజన, విద్యార్థి సంఘాల నాయకులు తైలి మధు, చింత వెంకటేష్ నాయకత్వంలో ఆదివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీ పార్టీ కార్యాలయం ఆవరణలో వందలాది యువకులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ భగత్ సింగ్ మరియు అతని స్నేహితుల జీవితం, వారు చూపిన త్యాగల బాటలు ఎన్నటికీ మరువలేనివని వారి పోరాటపటిమ దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ కు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వీటి పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని యువతకు స్వయం ఉపాధి కల్పనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యువజన విద్యార్థి సంఘ నాయకులు,వీరేష్, శ్రావణి,నిఖిల్ , కార్తీక్, సంజయ్, గణేష్, అంజి, భాను, స్వామి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖాద్రీబాగ్, జైస్వాల్ గార్డెన్ లో జరిగిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
–జైస్వాల్, మార్చ్ 23 (నిఘా న్యూస్):

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలి



### వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు శ్రీనివాసులు

**పలమనేరు, మార్చి 23 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వాలు వాల్మీకులకు నిర్దిష్టమైన హామీలిచ్చి తీవ్రమైన నష్టం చేశాయని కూటమి ప్రభుత్వమైనా ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు దొరస్వామి అధ్యక్షతన జరిగిన పలమనేరు నియోజకవర్గం వాల్మీకి సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ అనేక రూపాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసిన గత ప్రభుత్వాలకు చీమకుట్టినంత చలనం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు ఓట్లు కోసం వాల్మీకులకు లేనిపోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు సజ్జల జయ సింహా మాట్లాడుతూ పేరుకు మాత్రం బీసీలుగా బ్రతుకుతున్నామే గాని అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో కొట్టు మిట్టాడుతున్నామన్నారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చారని ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు చేర్చలేదని నిలదీశారు. రాజకీయ నాయకులకు వాల్మీకులకు న్యాయం చేయడానికి అసాధ్యమైనప్పుడు ఎన్నికలప్పుడు హామీలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా యూత్ ప్రెసిడెంట్ ముదరంపల్లి రెడ్డప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న దుర్మార్గం వలన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా వాల్మీకులను ఎస్టీలో కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, తలారి రమేష్, హరి కుమార్,బి. సుబ్రహ్మణ్యం, శంకర్ కుమార్, రిటైర్డ్ డీఎస్పీ సుకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ లో చలివేంద్రం ప్రారంభం



**చిలుకా నగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు నవకాంత్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నవకాంత్ ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.చిల్కానగర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్, ఆగం రెడ్డి, కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్ నాళవేలి మహేష్ ముదిరాజ్, ఓర్సు పెంటయ్య అమర్, సత్యం,శివ, తూర్పాటి జంగయ్య సుడుగు భాస్కర్ రెడ్డి, జగదీష్, శ్రీరాములు గుణ, భాస్కర్ డేవిడ్, రమేష్ భాస్కర్, రాజేష్ కిరణ్, సోనా గౌడ్, కుమార్కిరణ్ రమేష్, రమేష్, రెబలి భాస్కర్ చంటి, హస్సన్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




మల్లాపూర్, మార్చి 23 (నిఘా న్యూస్): మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం, దాతలు ముస్కె రాములు యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినంద నీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఐపీఎల్ మ్యాచ్ కు ఆర్టీసీ బస్సులు




విశాఖపట్నం, మార్చ్ 23 (నిఘా న్యూస్): సోమవారం జరిగే ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ కోసం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది సు మారు 30 బస్సులు విశాఖలో వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ స్టేడియం కు మధురవాడ క్రికెట్ స్టేడియంకు వెళ్లేందుకు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక బస్సులు గాజువాక ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ సింహాచలం కూర్మన్నపాలెం నుంచి స్టేడియంకు వెళ్తాయి. రద్దీను బట్టి బస్సుల సంఖ్యను పెంచడం లేదా తగ్గించడం చేస్తామని రీజనల్ మేనేజర్ అప్పల నాయుడు తెలిపారు

## లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న రాచమల్ల



బీబీ నగర్, మార్చి 23 (నిఘా న్యూస్): బీబీనగర్ మండలం వెనికిరాల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విమాన రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. వైభవంగా జరిగే రథోత్సవాన్ని కనులారా వీక్షించి తరించాలని ఆయన కోరారు. గతంలో దేవాలయం పునర్నిర్మానానికి సహకరించిన దాతలు, భక్తులు అందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి లక్ష్మీపద్మావతి, మడుపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిటీజింగ్ రౌడీయిజంను సహించేది లేదు

### పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్



చంద్రగిరి, మార్చి 23 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ఈవిటీజింగ్, రౌడీయిజం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ మీడియా సమావేశంలో ఆదివారం తెలియజేశారు. పబ్లిక్ పరీక్షలు దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తులను ఏర్పాటు చేశామని అన్నారు.ఎవరైనా ఈవిటీజింగ్,రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,ఇస్తే వాహనం సీజ్ చేస్తామని చెప్పారు.మద్యం తాగి వాహనాలు నడప రాదని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని,చట్టం దృష్టిలో అందరూ సమానులేనని,ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ అద్దంకిని సన్మానించిన మాల మహానాడు




వలిగొండ, మార్చి 23 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వ ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మాని%శీ%చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగు నీటి సమస్య రావద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్): దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షలు మంజూరు నియోజకవర్గంలో పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలి.రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి. కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి. రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కుల వృత్తులు ఉపాధి కల్పన పై గ్రామాల్లో అవగాహన కల్పించాలి. మండల జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని, మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, మండల అధికారులు హుస్నాబాద్, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# చెత్త ఫ్యాక్టరీని తొలగించండి





- మీర్జాపురంలో దుర్వాసనతో రోగాల పాలు అవుతున్న ప్రజలు
- ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి, వైసిపి నాయకులు

కొలిమిగుండ్ల, మార్చి 23 (నిఘా న్యూస్): కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం రామిరెడ్డి పల్లె గ్రామాల మధ్యన దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ కి చెందినవారు నూతనంగా చెత్త ఫ్యాక్టరీని ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి సేకరించిన చెత్తను చెత్త ఫ్యాక్టరీలో వేసి అందులోనుండి లిక్విడ్ తయారు చేస్తారని మీర్జాపురం గ్రామస్తులు తెలిపారు. ఈ చెత్త ఫ్యాక్టరీ వల్ల మీర్జాపురం రామిరెడ్డి పల్లె గ్రామాల ప్రజలకు పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుందని దీనివల్ల చర్మవ్యాధులు, ఉబ్బస వ్యాధులు ఇంకా అనేక వ్యాధులు వస్తున్నాయని రెండు గ్రామాల ప్రజలు తెలిపారు. మీర్జాపురం గ్రామ ప్రజలకు చెత్త ఫ్యాక్టరీ నుండి దుర్వాసన వస్తే సహించేది లేదని గ్రామ టిడిపి, వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.1999లో దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీకి చెందినవారు మీర్జాపురం ఇంకా చుట్టుపక్కల గ్రామాల నుండి సిమెంట్ నిర్మాణం కోసం భూములను కొనుగోలు చేశారు. ఆనాడు దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వారు పరిశ్రమను నిర్మిస్తాము అంటేనే భూములను అమ్ముకున్నామని, మా పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని ఆశతో భూములను అమ్ముకుంటే వాళ్లు ఇంతవరకు సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించలేదని గ్రామ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్తగా వ్యర్థ పదార్థాలతో కూడిన పరిశ్రమను నిర్మించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వ్యాధులు వస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. అసలు ఈ చెత్త ఫ్యాక్టరీ కి చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఎలా అనుమతులు ఇస్తారు అనుమతులు కూడా ఉన్నాయో లేదోనని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డు అధికారులు మీర్జాపురం కోటపాడు రామిరెడ్డి పల్లె గ్రామాల ప్రజల నుండి వారి అభిప్రాయాలు తీసుకొని చెత్త ఫ్యాక్టరీని ఇక్కడ లేకుండా తొలగించాలని మీర్జాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి అన్నారు. చెత్త ఫ్యాక్టరీని ఇక్కడి నుండి తొలగించాలని మీర్జాపురం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ , పొల్యూషన్ అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించలేని పక్షంలో చెత్త ఫ్యాక్టరీ ఎదుట ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మీర్జాపురం గ్రామ ప్రజలు ఆగ్రహంతో తెలిపారు.

# భగత్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

### ఘట్ కేసర్ లోభగత్ సింగ్ కు సీపీఎం నివాళులు



ఘట్ కేసర్, మార్చి 23 (నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(ఎం), ఘట్ కేసర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే పోరాడి ఉరి కంబాన్ని ముద్దాడిన అమరులైన విప్లవ కెరటాలు కామ్రేడ్ భగత్సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ 94 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత లు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్గురు సుద్దేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులైన దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి ఉరికోయ్యలను ముద్దాడిన మహనీయులు కామ్రేడ్ భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని విప్లవ వర్ధిల్లాలి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ అందరిని రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలు లేని దేశం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో వ్యతిరేకంగా మహనీయులంతా పోరాటం చేసారు. ఈ దేశ ప్రజలు గుండెలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. నేటి యువత జాతీయ ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల, కులాల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలిస్తుందని అదేవిధంగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. దానికి వ్యతిరేకంగా నేటి యువత జాతీయ ఉద్యమ పూర్తితో ఉద్యమాలు విప్లవోద్యమాలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం సమానత్వం కోసం సమ సమాజం కోసం యువత కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్గురు, సుక్ దేవ్ స్ఫూర్తితో మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.పోచయ్య, బిసునీత దేవి, చింతల అనిల్, శ్రీను, సునీత, అర్చన సంజన, షారుణ్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పీడిస్తున్న కలుషిత నీరు, మురుగు నీటి సమస్య



- పట్టించుకోని జలమండలి సెక్షన్ అధికారులు
- సమస్యలు చెప్పుకుందామంటే ఫోన్ లిఫ్ట్ చేయని వైనం

అంబర్ పేట, మార్చ్ 23 (నిఘా న్యూస్): వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్(జలమండలి) అంబర్ పేట సెక్షన్ పరిధిలోని ప్రజలను ఇబ్బంది పెడుతున్న మంచినీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంలో సెక్షన్ అధికారులు, సిబ్బంది పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. మురికివాడలు అధికంగా ఉన్న ఈ సెక్షన్ పరిధిలో ప్రస్తుత వేసవికాలం పైప్ లైన్ లకు లీకే జీలు, నల్లాలలో కలుషిత నీటి సరఫరా, డ్రైనేజీ మురుగు సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడంలో సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కనీసం లీకేజీలు, కలుషిత నీరు, మురుగు సమస్యలపై ఫిర్యాదు చేద్దామని మేనేజర్ ప్రదీప్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ లకు ఫోన్ చేసిన వారు స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సెక్షన్ పరిధిలో నెలకొంటున్న మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ప్రస్తుతం అంబర్ పేట డివిజన్ లోని కొన్ని బస్తీలలోని నల్లాలలో కలు షితమైన మురుగునీరు సరఫరా అవుతుందని, కలుషిత నీటిని తాగి కొందరు అస్వస్థతకు గురయ్యారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పలుచోట్ల డ్రైనేజీలు నిండుకొని మురుగునీటి సమస్య తలెత్తుతుందని, లీకేజీల కారణంగా విలువైన మంచినీరు వృధాగా పోతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బృందావన్ కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ, రోడ్లు

### అందెల శ్రీరాములుకు వినతిపత్రం అందజేసిన షేర్ సింగ్



పహాడీషరీఫ్, మార్చి 23 (నిఘా న్యూస్): జల్పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలోని బృందావన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారిందని, టాక్స్ లు మాత్రం ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారని, అభివృద్ధి మాత్రం శూన్యమని శ్రీరామ కాలనీ బిజెపి నాయకుడు షేర్ సింగ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కు సమస్యల పట్ల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రోడ్డుపై మురుగునీరు పారడంతో అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన చేశారు. లోతట్టు ప్రాంతంలో మురుగునీరు నిలువ కావడంతో దోమలు వృద్ధి చెంది, అవి కుట్టడంతో కాలనీవాసులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోపించారు. రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అని తెలిపారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పరిష్కారం చేయడం లేదని తెలిపారు. స్పందించిన అందెల శ్రీరాములు యాదవ్ సోమవారం ఉదయం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారని షేర్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గోపాల్, బాలాజీ, మహదేవ్, అనిల్ బిరుదర్ పాల్గొన్నారు.




భరతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 యేళ్ళ వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా చిల్కానగర్ లో ఆ అమరవీరుల చరిత్రను గుర్తు చేసుకుంటూ, వారి స్మృతికి నివాళులు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి.

*–చిలుకానగర్, మార్చి 23 (నిఘా న్యూస్):*

## బిఆర్ఎస్ కండువా కప్పుకున్న తాడూరి




గన్నేరువరం, మార్చి 23 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాడూరి వంశీకృష్ణ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మానకొండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాడూరి వంశీ కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాడూరి వంశీకృష్ణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మాడుగుల రవీందర్ రెడ్డి, మానకొండూర్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు సురేష్, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మహిళా అధ్యక్షురాలు కుటుంబ నవీన మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు వనిపల్లిని సత్కరించిన అందెల



బాలాపూర్, మార్చ్ 23 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షులుగా నూతనంగా నియమించిన వనిపల్లి శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీని మరింత పటిష్టపరిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నడికుడ యాదగిరి ఏనుగు ప్రభాకర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజీ శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రబోధోత్సవం, పూర్ణాహుతి




బాలాపూర్, మార్చ్ 23 (నిఘా న్యూస్): జిల్లెల్ గూడ న్యూస్ గాయత్రి నగర్ లోని శ్రీశ్రీ శారదా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సప్తమ వార్షికోత్సవం మూడవ రోజులో భాగంగా శ్రీమద్ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి ఆధ్వర్యంలో ప్రభోధోత్సవం శ్రీ సూక్త పురుషసుక్త హెూమం, పూర్ణహుతి, ఘనంగా నిర్వహించారు. పూజ్య శ్రీ శ్రీమద్ జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వాముల వారి పరిపూర్ణ ఆశీర్వచన నామాల్లో మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సోదరుడు నర్సింహా రెడ్డి, చల్లా జయచేంద్ర రెడ్డి లు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వందనం కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన అర్చకులు దీక్షితులు, చల్లాబాల్రెడ్డి,సత్య నారాయణరెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, బి.భాస్కర్ రెడ్డి, బి.మధుకర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, ఈవీ సత్యనారాయణ, దామోదర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, సెక్రెటరీ ప్రేమ్ చంద్రారెడ్డి, 20వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వంటేరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నేతలు



బెల్లంకొండ, మార్చి 23 (నిఘా న్యూస్): మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆనంద్ బాబు, ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆనంద్ పాల్గొని పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి, శ్రీనివాసరావు, పేతురు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం సన్ రైజ్ - రాజస్థాన్ రాయల్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి తిలకించారు.**

*–హైదరాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):*

# కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యేల పూజలు

### హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయిత్ నందు శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో హెూమము, అభిషేకము,విశేష పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎల్ బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సయంబు కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానం అర్చకులు కన్నయ్య పంతులు, రామకృష్ణ పంతులు, కమిటీ సభ్యులు కంచ మీది శివ్వయ్య, కమ్మ లక్ష్మణ్, శామీర్పేట వినోద్ రెడ్డి, ఈగ సంతోష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జెట్టా కిషోర్, నిరంజన చారి గడ్డం పాపిరెడ్డి, గజ్జల సత్యరాజ్ గౌడ్ చుక్క కిరణ్, బోసాని పవన్ కుమార్, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటిలో చేరుస్తామని మంత్రి హామీ

### మంత్రి శ్రీధర్ బాబుకు
### మహేశ్వరం అఖిలపక్ష నేతల వినతి పత్రం



**మహేశ్వరం, అర్బన్, మార్చి 23 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫ్యూచర్ సిటిలో కలపాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబుకు అఖిల పక్ష నాయకులు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ లో భేటీ అయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటిలో కలిపేందుకు ప్రయత్నిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కేఎల్ఆర్ ఎప్పటినుండో కందుకూరు, మహేశ్వరం మండలాలను కలపాలని కోరినట్లు శ్రీధర్ బాబు గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్ష, అఖిల పక్ష నాయకుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫోర్త్ సిటీలో కలపి ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని కిచ్చన్న లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు యాదగిరి రెడ్డి, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, మాదవాచారి, సుదర్శన్ యాదవ్, వర్కల యాదగిరి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, కర్ణాకర్ రెడ్డి, దత్తు నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆడుకోవడానికి వెళ్లిన బాలిక అదృశ్యం



**మహేశ్వరం, మార్చి 23 (నిఘా న్యూస్):** ఆడుకోవడానికి ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండల పరిధిలోని దేవేందర్ కాలనీలో నివాసముంటున్న పప్పు యాదవ్ కుమార్తె కాజల్ (11) 3వ తరగతి చదువుతున్నది. 23న మధ్యాహ్నం ఇంటి నుండి ఆడుకోవడానికి అని బయటికి వెళ్ళి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బాలిక కోసం పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈమె ఆచూకీ తెలిసిన వారు పహడిషరీఫ్ పోలీసు, రాచకొండ వారి 8712662367, 8712662397, 8712662681 నెంబర్లకు ఫోన్ చేసి తెలియపరచగలరని పోలీసులు తెలిపారు. ఇంటి నుండి బయటికి వెళ్ళేటప్పుడు స్కూల్ యూనిఫామ్ దరించి ఉంది.

# రాష్ట్రంలో సంఘ్ కార్యకలాపాలను విస్తరిస్తాం

### జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే



**హైదరాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జన్ సేవా సంఘ్ కార్యకలపాల విస్తరణలో భాగంగా ప్రతి నెలా పెద్ద సంఖ్యలో సభ్యులను చేర్చుకోవాలని సంఘ్ పరివారానికి జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అల్వాల్ రీజినల్ అధ్యక్షుడు మహేందర్ సింగ్ పితావత్, తిరుమలగిరి రీజినల్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ కుమావత్ నాయకత్వంలో నార్త్ జోన్ జోనల్ అధ్యక్షుడు రాధే శ్యామ్ రాయ్ యాదవ్ మార్గదర్శకత్వంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంఘ్ ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే, ఉత్తర డివిజన్ డివిజనల్ అధ్యక్షుడు రాధేశ్యామ్ రాయ్ యాదవ్, మహేందర్, బస్తా రామ్ కుమావత్, నేమిచంద్ గోయల్, సునీల్ పవార్, ధర్మ రామ్, దినేష్, కిషన్ దేవాసి తదితరులు ఇందులో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఘన సన్మానం






### విజయోత్సవ ర్యాలీలో భారీగా హాజరైన ఉపాధ్యాయులు

**రంగశాయిపేట, మార్చి 23 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రంగషాయిపేట్ బూతు నెంబర్ 44 నిర్వాహకులు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శ్రీపాల్ రెడ్డి రంగసాయిపేటకు విచ్చేసినప్పుడు రంగసాయపేట బొడ్రాయి, మహంకాళి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత ఆదివారం రంగసాయపేటకు వచ్చి బొడ్రాయి దగ్గర 101 కొబ్బరికాయలు సమర్పించి, మహంకాళి అమ్మ వారి ఆలయ పూజారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దామెర కొండ సదానందం అధ్యక్షతన సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను తీర్చడానికి ప్రయత్నిస్తానని, అనునిత్యం ప్రభుత్వంతో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ఉంటానని, గెలుపుకు సహకరించిన వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట బూత్ ఇన్చార్జులు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతి రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గోపాల్ పింగిలి విజయపాల్ రెడ్డి గీసుకొండ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వల్లాజి నరసింహస్వామి వర్ధన్నపేట అసోసియేట్ అధ్యక్షులు, తమ్మి దయాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మిత్తింటి శ్రీనివాస్ కందకట్ల రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు కోతుల కుమార్, వేల్పుల కొమరయ్య పాక కుమార్, బొమ్మెర కుమార్ సంగెం మండల అధ్యక్షులు విజయకుమార్ పర్వతగిరి అధ్యక్షులు రాములు నల్లబెల్లి ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శంకర్రావు రఘు వంశీ సురేష్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి రఘువీరు జక్కం దామోదర్ కిషన్ రాష్ట జిల్లా మండల బాధ్యులు జలీల్ కడారి మహేష్ కురుమ యాదగిరి బిక్షపతి కర్ణాకర్ రెడ్డి సునీల్ రాజేష్ పెద్దిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మతోన్మాదంపై పోరాటమే భగత్ సింగ్ కు ఘన నివాళి

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

**వలిగొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చిపల్లి సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ల క్రితం బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిషర్ల దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని 23 సంవత్సరాల అతి చిన్న వయసులో వారిని ఎదిరించి భారతదేశ ప్రజల హృదయాల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిలించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అయన స్నేహితులు రాజ్ గూర్,సుఖ్దేవ్ లు అని వారి స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాడు భగత్ సింగ్ కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి పొందడమే కాకుండా స్వాతంత్ర్య అనంతరం స్వదేశి దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని కోరుకున్న ఏకైక స్వాతంత్ర ఉద్యమకారుడని గుర్తు చేశారు. నాడు భగత్ సింగ్ చెప్పినట్లు నేడు స్వదేశంలో దోపిడీ,పీడనలు,దౌర్జన్యాలు, కొనసాగుతున్నాయన్నారు. ఒక వ్యక్తి మరొక వ్యక్తిని ఒక జాతి మరొక జాతిని దోపిడీ చేసే విధానంలో మార్పులు వచ్చేదాకా విప్లవం ఉంటుందని విప్లవం అజయమంటూ నినదించిన గొప్ప ముందుచూపు కలిగిన విప్లవకారుడని గుర్తు చేశారు. నేడు దేశంలో కొనసాగుతున్న అసమానతలకు, సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పోరాడే అనేకమంది భగత్ సింగ్ లు నేడు అవసరం ఉందని వారి స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాల్లో యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లోడే మల్లేశం,దయ్యాల సత్య రాములు,కందగట్ల సాయిరెడ్డి, వేముల నాగరాజు, కల్కూరి రామచంద్రు,వేముల ప్రవీణ్, గ్రామ ప్రజలు కందడి భూపాల్ రెడ్డి, చిన్నం అంజయ్య,గుణగంటి గౌరిష్,కల్కూరి పాపయ్య, సిరికొండ యాదయ్య, కందడి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# యువత హక్కుల కోసం ఉద్యమించాలి




- ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**మేడిపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** ఆదివారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయి, భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు వినోద్, రాజు, గోపి, అవినాష్, దుర్గ, హరీష్, కామేష్, ఆకాష్, రుద్ర, శివానంద, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లిఖార్జున స్వామి కళ్యాణం



**కరీంనగర్ రూరల్, మార్చి 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ అనుబంధ గ్రామమైన గుంటూరుపల్లిలో భక్తుల కొంగు బంగారమైన కోరమీసాల శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఒగ్గు పూజారి సాయిల్ల శివయ్య ఒగ్గు బృందం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామిని బంతి పువ్వులు మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించి స్వామివారిని రంగుల పట్నంలో నిలిపి ఒగ్గు వారి పూజలతో మల్లికార్జున గొల్ల కేతమ్మల కళ్యాణం నిర్వహించి అగ్నిగుండాలతో శివసత్తుల ఆడంబరాలతో కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా మల్లన్నకు బోనాలను సమర్పించారు. ఉదయం పూజలు అగ్ని గుండాలతో మధ్యాహ్నం పట్నాలు బోనాలతో సాయంత్రం అన్నదాన కార్యక్రమంతో ఆలయ ప్రాంగణమంతా పసుపు బండారుతో కోలాహలంగా మారిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్తులత కలిసి గ్రామం శుభిక్షంగా, ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ప్రతి ఏటా నాగుల మల్లికార్జున స్వామి పట్నాలు బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన ఆలయ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. మల్లన్న కళ్యాణ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాచర్ల సత్యనారాయణ, సాయవేణి రాజ కొమురయ్య, బిజెపి నాయకుడు దాది సుధాకర్, చెట్టి శ్రీనివాస్, సాయివేణి సదానందం, సాయవేణి రవి యాదవ్, సాయవేణి శ్రీనివాస్, తంగేళ్ల లక్ష్మయ్య, నలువాల సదానందం, తంగేళ్ల రాజు, కాల్వ మల్లేశం, బైకన్ రాజు, గ్రామ యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసి బిల్లు ఆమోదం అభినందనీయం



**వలిగొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అభినందనియమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ అన్నారు. వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడరు బిసి లకు విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు 42 శాతనికి పెంచుతూ అసెంబ్లీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై హర్షము వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జల్పల్లిలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు




**పహాడీషరీఫ్, మార్చి 23 (నిఘా న్యూస్):** దేశం కోసం తన ప్రాణాన్ని అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్ అని బిజెపి నాయకులు శాంత కుమార్ నాగార్జున, బోడ హరికృష్ణ, కృష్ణ, ప్రభాకర్, మాజీ సైనికుడు వాసుబాబు తదితరులు కొనియాడారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ పరధి శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్ అని తెలిపారు. సరిగ్గా 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్, రాజ్ గురులను పాకిస్థాన్‌లోని లాహెూర్‌లో హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ముగ్గురిని వరుసగా నిల్చోబెట్టి ఉరి తీశారు. ఉరి కొయ్య ముందు నిల్చుని కూడా ఆ ముగ్గురు ఏమాత్రం భయపడ లేదన్నారు. చిరునవ్వుతోనే మృత్యువును కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్. ఆయన పేరు వింటే చాలు, యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతో మంది యువతలో స్ఫూర్తి నింపిందన్నారు. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్ అని కొనియాడారు.

# ఘనంగా షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**మేడిపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తా లో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపరాజు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్, జె.లక్ష్మి, బాపరాజులు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడు అని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరచాడని తెలియజేశారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లకారుడని కొనియాడారు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడ పడుతున్నాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం పార్టీ స్థాపక సమితిలో ఆయన ఒకరని తెలియజేశారు. భారత్ లో బ్రిటిష్ పాలను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. యుక్త వయసులోనే ఐరోపా విప్ల ఉద్యమాలను గురించి చదివిన భగత్ సింగ్ సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడని అనేక విప్లవాత్మక సంస్థలలో అతడు చేరాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ప్రమీల, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి దండు రమేష్, మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు బి.ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, కనకయ్య, ది మదర్, తమన్నా, జ్యోతి, రమతార, నర్సమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు ఘన నివాళి



**ఖమ్మం, మార్చి 23 (నిఘా న్యూస్):** నాడు తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ పోరాడితే నేటి పాలకుల మతోన్మాదం, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ నాయకులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా స్థానిక వివిసి ఫంక్షన్ హాల్ వద్ద సిపిఐ నాయకులు భగత్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చిరుప్రాయంలోనే భగత్ సింగ్ గడగడలాడించారని ఆయన మరణించి 94 సంవత్సరాలు గడిచినా భారతదేశ ప్రజల హృదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన పోరాటం యావత్ భారత జాతికి ప్రేరణనిచ్చిందని ఆయన త్యాగం ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసిందన్నారు. నేడు యువశక్తిని నిర్వీర్యం చేస్తూ చైతన్యం స్థానే మతం మత్తును నూరిపోస్తున్న పాలకులకు వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ చెప్పినట్లుగా అభ్యుదయ భావాలతో అధ్యయనం చేయాలని ప్రజలను చైతన్యపర్చడమే లక్ష్యంగా యువత పని చేయాలని ఆయన కోరారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉపాధి కల్పన రంగాలు వట్టిపోతున్నాయని, యువతలో నైరాశ్యం నెలకొంటుందని ఆయన తెలిపారు. యువతను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే భగత్ సింగ్ కు మనమిచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీను,పగడాల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## లాహొటి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**ఇల్లందు, మార్చి 23 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనశ్యామ్ లాహొటిఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.నందకిషోర్, ఎస్.కే.ఇమామ్, జానీ భాయ్, అక్కిరాజు గణేష్, గోచి కొండ సత్యనారాయణ, గూడా బాబురావు, మహబూబ్, సుదర్శన్ కోరి, వచ్చా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, కదారి రాజేందర్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు



**రామడుగు, మార్చి 23 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా సమితి నూతన కమిటిని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా కుమారస్వామి, అధ్యక్షులుగా బద్రి సూర్యం, ఉపాధ్యక్షులుగా పూరెల్ల రవీందర్, సయిండ్ల నర్సింగమ్, జనరల్ సెక్రటరీగా ఐతరవేని శ్రీనివాస్, కోశాధికారిగా బొద్ల శ్రీధర్, సలహాదారుగా నార్ల శ్రీహరి, జాయింట్ సెక్రటరీగా కదారి వీరయ్య, వేముల కృష్ణ, కార్యవర్గ సభ్యులు వెంకట రమణ, శెకల్ల రాజేష్, రాగం మహేష్, అనుపురం పర్శరం, పంజాల సతీష్, గాలిపెల్లి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మద్దూర్, మార్చి 23 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2011-12 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో అప్పుడు వారికి పాఠాలు చెప్పిన టీచర్లను ఆహ్వానించి సన్మానించారు. ఒకరికి ఒకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ హ్యాపీ గా గడిపారు. భోజనం అనంతరం ఎవరి గమ్య స్థానాలకు వారు పయనమయ్యారు.కార్యక్రమంలో మాజీ హెచ్ఎం లు శ్రీనివాస్ రెడ్డి.వేణుగోపాల్,అశోక్ కుమార్, వేగప్ప,సవిత,అలివేలు, భాను ప్రకాష్ ,కృష్ణ వసంత కుమార్ శ్రీనివాస్,శంకర్, అంజనాయక్, సోమ్లా నాయక్,అనిత, వరలక్ష్మి తో పాటు 55 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ లో మ్యాన్ హెూల్ ఇబ్బందులు



**అంబర్ పేట్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ లో ని ప్రేమనగర్ ప్రధాన రహదారిపై డ్రైనేజీ మ్యాన్ హెూల్ కుంగిపోయి ప్రమాదాలు జరుగుతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు సమాంతరంగా ఉండాల్సిన మ్యాన్ హెూల్ మూత భూమిలోకి కుంగి పోయిందని వారు తెలిపారు. రాత్రుళ్లు మ్యాన్ హెూల్ కనిపించక ద్విచక్ర వాహనదారులు అందులో పడి గాయాల పాలవుతున్నారని వారు తెలిపారు. ఈ విషయమై అంబర్ పేట సెక్షన్ జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా ప్రేమ్ నగర్ లోని పలు ప్రాంతాల్లో మ్యాన్ హెూళ్లు భూమిలో కుంగిపోయి ప్రమాదాలకు నిలయాలుగా మారాయని వారు తెలిపారు.

## తిరుపతిని మద్య రహిత క్షేత్రంగా ప్రకటించాలి




**తిరుపతి, మార్చి 23 (నిఘా న్యూస్):** శ్రీనివాస సదానంద స్వామి స్వాముల ఆధ్వర్యంలో చేపట్టిన తిరుమల పవిత్రతను కాపాడుకుందాం శ్రీవారి పాదాల చెంత ముంతాజ్ హెూటల్ ను నిలిపివేయాలని నిరసనలు నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బీసీ నాయకులు శ్రీవారు భక్తుల జగన్నాథం, అభయ హస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి లు అన్నారు. సీఎం తిరుమలకు వస్తున్నారు. సీఎం నోటి శుభవార్త వింటురని టిటిడి పాలకమండలి చైర్మన్ స్వాములకు ఫోన్ చేసి స్వయంగా తెలిపారని హిందూ పరిషత్ ఓంకార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల ప్రక్షాళన ముంతాజ్ హెూటల్ తోనే మొదలెట్టారని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సైనికులకు హిందువులకు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిని మద్య రహిత క్షేత్రంగా కలిసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు. పలు పుణ్యక్షేత్రాలలో మద్యరహిత పుణ్యక్షేత్రాలుగా ఎలాగైతే చేశారో, అలాగే తిరుపతి పుణ్యక్షేత్రాన్ని కూడా మద్యం రహిత క్షేత్రంగా చేసేంతవరకు హిందువులందరూ కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభయాస్త గోవింద మండలి సేవా సభ్యులు సురేష్, రోహిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊటూర్ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**కరీంనగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలో కేతకీ దేవి,మేడలా సమేత మల్లికార్జున స్వామి చతుర్ద 4 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసాయి. చివరి రోజు పట్నాల మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. యాదవ కులస్తులు, ఒగ్గు కళాకారులచే పట్నాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గుడికి ముఖ్యంగా సిసి రోడ్డు ఎంతో అవసరం ఉందని, అదేవిధంగా గుడి అభివృద్ధి కి త్వరలో అవసరమైన నిధులు మంజురుకు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ వైస్ చైర్మన్ రాముడి తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మొర్రి సునీత శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొంగని సునీల్ గౌడ్ నాయకులు పుట్ట రంగస్వామి, మొర్రి శంకర్,పల్లెర్ల మల్లేశం.సీత నాగరాజు,యాదవ సంఘం అధ్యక్షులు,కొంగర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు గోగు కుమార్, కార్యవర్గం మెంబెర్స్ సంపత్, కుమార్,శ్రీనివాస్, వెంకటేష్, నరేష్, శెరలు, గోకుల్ నవ యూత్ అధ్యక్షులు నాగార్జున్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, కార్యవర్గ మెంబర్స్ సాగర్, సంపత్, దేవేందర్, సతీష్, శ్రీనివాస్, రాకేష్, దేవేందర్, కరీంనగర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సంతబోయిన ప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు,జెట్టి కొమురెల్లి యాదవ్, గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్,యాదవ సంఘం సభ్యులు మహిళలు, యూత్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్..

# గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలి: ఏఐవైఎఫ్




**వలిగొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజు గురు, సుఖ్ దేవుల 94 వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహెూన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న,కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది. వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనక బోయిన ఆంజనేయులు, సుదగాని మచ్చగిరి, నలబాల సోమేశ్, నవీన్, పూడూరి నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### పిసిసి డెలిగేట్ ఆర్.చంద్రశేఖర్



**అల్వాల్, మార్చి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో ఆనందంతో జీవనం సాగిస్తున్నారని పిసిసి డెలిగేట్ ఆర్.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్కాజ్గిరి పార్లమెంట్ నియో జకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి నియోజకవర్గం క్యాంప్ ఆఫీస్ లో 133 మచ్చ బొల్లారం డివిజన్ కార్యకర్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ, ప్రజల ఆదరాభిమా నాలను చూరగొంటున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఆదరాభిమానాలు పొందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలపై వారు చర్చించారు. 6 సూత్రాల పథకం ఏ విధంగా అమలు జరుగుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలల్లో ఏ విధంగా పని చేయాలో తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజక వర్గం ఇంచార్జ్ తోట లక్ష్మికాంత్ రెడ్డి, 133డివిజన్ కార్పొరేటర్, జితేందర్ నాథ్, సర్కిల్ ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, కో-కన్వీనర్ సి.యల్.యాదగిరి, సర్కిల్ మహిళ అధ్యక్షురాలు వినాశ్ మేరీ,మల్కాజిగిరి సీనియర్ నాయకులు శ్రీనివాస్, 133 డివిజన్ కన్వీనర్ బి.సురేంద ర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భాశయంలో విజయవంతంగా కణతి తొలగింపు

### సివిల్ సర్జన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్



**హైదరాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):** నగరంలోని ఒక (54) సంవత్సరాల మహిళకు గర్భాశయంలో కణతి, అండాశయం పైన కణతి ఏర్పడింది. తద్వారా మహిళా అనారోగ్యంగా బాధపడుతూ ఉండేది. ప్రైవేట్ ఆసుపత్రికి సందర్శించగా రూపాయలు లక్ష చెల్లించాలని ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం సూచించిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించగ సివిల్ సర్జన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఆర్ ఎం ఓ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ క్రాంతి కిరణ్, మత్తుమందు వైద్య నిపుణులైన డాక్టర్ గిరిధర్ వారి బృందం కలిసి మహిళ గర్భాశయంలో ఉన్న కణితిని, అండాశయం పైన ఉన్న కణితిని శస్త్ర చికిత్సతో తొలగించారు. దీంతో కుటుంబ సభ్యులు శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా శస్త్ర చికిత్సలు చేస్తున్నందున నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సివిల్ సర్జన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా ఆధ్వర్యంలో నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలోని శస్త్ర చికిత్స విభాగంలో హెర్నియా, అపెండిక్స్, గాల్ బ్లాడర్, అర్షమొలలు (పైల్స్), అన్ని రకాల గడ్డలు శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరుగుతుందని వివరించారు. నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోచారం లోని ఎల్ఐజిలో స్వచ్ఛ భారత్






**ఘట్ కేసర్, మార్చి 23 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో ఆదివారం ఎల్ఐజి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ఎల్ఐజి కాలనీలో అసోసియేషన్ తరపున ప్రతి ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో చెత్తాచెదారాన్ని తొలగించి స్థానికులకు చక్కటి వాతావరణాన్ని సృష్టిస్తామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారులకు తమ వంతు సహకారాన్ని అందిస్తూ కాలనీలో ఉన్నటువంటి బ్లాక్ ల చుట్టూ చెత్తాచెదారం గత కొంత కాలంగా నుండి పేరుకు పోవడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు నీరు సక్రమంగా అందిస్తూ ఉన్నారు. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలని ఆయన తెలిపారు. ఆదివారం కాలనీలో అసోసియేషన్ తరపున స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ని సంప్రదించడంతో వారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కొంత మంది సిబ్బందిని మాకు తోడుగా పంపించి సహకరించినందుకు ఆయనకు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వాణికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలను తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. మును ముందు కాలనీ అభివృద్ధి కోసం చక్కటి కార్యక్రమాలను చేపడుతూ కాలనీలోని ఉన్న ప్లాట్ల ఓనర్ల సహకారంతో ముందుకెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉమా శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ చౌదరి, జాయింట్ సెక్రెటరీ రాజు గౌడ్, సోమన్న కోశాధికారిగా ముచ్చు మల్లన్న, కార్యవర్గ సభ్యులు రమేష్, దుర్గయ్య గౌడ్, సురేష్, అమర్, శేఖర్, ప్రశాంత్, నిరంజన్, రవి, అసోసియేషన్ ముఖ్య సలహాధారులు విజయ్, భాస్కర్ కాలనీవాసులు ధనుంజయ, వెంకటేష్ మున్సిపాలిటీ సూపర్వైజర్ పి.వినోద్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం ఇమామ్ లకు బట్టలు పంపిణి



**మద్దూర్, మార్చి 23 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రంజాన్ నెలలో ప్రతి సంవత్సరం అన్ని మస్జిద్ లలో ని ఇమామ్, మౌజన్ లకు కొత్త బట్టలు అందజేస్తున్నారు. అందులో భాగంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని ఉమ్మడి మద్దూరు మండలంలోని ఇమామ్ లు,మౌజన్ లకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జామ మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, హబీబ్,ఉస్మాన్,సలాం, హుస్సేన్, అహ్మద్,ఖలీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**మోత్కూరు, మార్చి 23 (నిఘా న్యూస్):** భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవు ల ఆదివారం 94వ వర్ధంతి సందర్భంగా మోత్కూరు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులో అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు అని,భారత స్వాతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్ రాజా గురు సుఖ్ దేవులు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని అన్నారు.భారతదేశ%శీ% ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని అన్నారు. భారతదేశ దాస్య విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెల్లవాని గుండెను చీల్చి చెండాడిన వీర యోధులకు ఆదివారం వర్ధంతి కి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొమ్మగాని జయరాములు,రాచకొండ రాములమ్మ,పట్టణ, మండల నాయకులు పి.సత్యనారాయణ, మెతుకు అంజయ్య,లోడ యాదమ్మ,గుండు లక్ష్మి, వేముల బిక్షం,నిమ్మల యాదయ్య,బీసీ నాయకులు బుర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సబిత



**బాలాపూర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ నవయుగ కాలనీలో సీసీ కెమెరాలను మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం అని కమ్యూనిటీలో విశ్వాసాన్ని పెంచుతాయి అని అన్నారు. సీసీ కెమెరాలు దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలు అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని ఎదిరించైనా సరే నిధులు తీసుకొస్తానని అన్నారు. ఈ విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచే ప్రయత్నాలు అభినందనీయమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి

### అహల్య భాయ్ హెూల్కర్ 300 వ జయంతి వేడుకలు




**మల్కాజిగిరి. మార్చ్ 23 (నిఘా న్యూస్):** వీర్ భారతి సేన ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల బలిదాన్ దివస్, అహల్య భాయ్ హెూల్కర్ 300 వ జయంతి కార్యక్రమం వినాయక నగర్ లోని వీరభారతీసేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా రవీంద్రనాథ్, ఉడుత నవీన్ హాజరై దేశ స్వతంత్ర సాధన కోసం షాహిద్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరి కంభాన్ని ముద్దాడి ఆంగ్లేయులు గుండెల్లో గుబులు పుట్టిం చారని తెలిపారు.ఆ మహనీయులు చేసిన వీరోచిత పోరాటం, ప్రాణత్యాగాల గురించి వివరించారు. ఆ ధీరులు ఇప్పటికీ, ఎప్పటికి యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మధుయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వర్ణలత, లీలావతి, సుశీలక్క, వర్షిత, జగదీష్, గడప నవీన్, శ్రీకాంత్, శంకర్, యెల్లేష్, సత్యనారాయణ స్వామి, మారుతీరామ్, శివ, వెంకటేష్, కిరణ్, మహేష్, వివేక్,సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్యజీవి కామ్రేడ్ నందం వీరాస్వామి




**మొవ్వ, మార్చ్ 23 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కాజ గ్రామంలో సీనియర్ సభ్యులు కామ్రేడ్ నందం వీరాస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఎం పార్టీ మొవ్వ మండల నాయకత్వం, కాజ శాఖ ఆధ్వర్యంలో నందం వీరాస్వామి కి సంస్మరణ సభ ఆదివారం కాజ గ్రామంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, కొడాలి కరుణాకర్ రావు, బొల్లా సుబ్ర మణ్యేశ్వరావు, సీనియర్ పార్టీ సభ్యులు కామ్రేడ్ రావులపల్లి మురహరి, బత్తిన రామచంద్రరావు, కర్ర నందీశ్వరరావు, కొడాలి శ్రీనివాస్ రావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, నందం వీరాస్వామి కుమారులు నందం సుబ్రమణ్యం, వెంకట చలపతి తదితరులు పాల్గొని నివాళులు అర్పించినారు.



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్ద బోనాల బైపాస్ రోడ్డులో ప్రమాదవశాత్తు గుర్తుతెలియని వ్యక్తి బైక్ పై నుండి కింద పడి ఉండగా అతన్ని గమనించిన ముస్తాబాద్ మండల నాయకులు వెంటనే 108 కి ఫోన్ చేసి అంబ్లెన్స్ లో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి సహాయంలో మానవత్వం చాటుకున్న పోతుగల్ మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్ అక్కరాజు పర్శారములు శంకర్, బొబ్బిలి హనుమంతు కిష్టయ్యను పలువురు అభినందించారు.

*-ముస్తాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):*

## రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** ఈనెల 27 న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా ఆదివారం రాజమండ్రి ధన్వంతరి బ్లడ్ బ్యాంకు నందు చిరంజీవి యువత అధ్యక్షులు ఏడిద బాబి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించి, కష్ట కాలంలో రక్తదానం చేసి ఎన్నో ప్రాణాలను నిలబెడుతున్న రక్తదాతలను అభినందించారు. మెగా ఫ్యామిలీ పట్ల ఏడిద బాబి చూపిస్తున్న అభిమానాన్ని, చేస్తున్న పలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు, జన సైనికులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం



**మద్దూర్, మార్చి 23 (నిఘా న్యూస్):** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల్చేడ్ వాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక ను తరలిస్తుండగా మద్దూరు పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొత్తపల్లి మండలం ఎక్కమేడు గ్రామనికి చెందిన ట్రాక్టర్ యజమాని గాదెపాక బాలవర్ధన్ పై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టివారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మహిళా కానిస్టేబుల్ ను పరామర్శించిన కరీంనగర్ సీపీ



**కరీంనగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ లోని ఓ స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాలునందు ఆదివారం కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా బైక్ తో ర్యాలీ గా వచ్చిన ఒక యువకుడి మోటార్ సైకిల్, అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్నరూరల్ పోలీసుస్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ పద్మజ (27) పాదాలపైకి దూసుకెళ్లిందని, ఆమెకు స్వల్ప గాయానికి గురైనందున చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్ ను కరీంనగర్ పోలీసు కమీషనర్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వల్పగాయమైందని త్వరగానే కోలుకుంటుందని వైద్యులు చెప్పడంతో బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని రకాలుగా తోడుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ కమీషనర్ వెంట రూరల్ ఏసీపీ శుభమ్ ప్రకాష్, ఇన్స్పెక్టర్లు కరీంనగర్ వన్ టౌన్ బిల్లా కోటేశ్వర్, కరీంనగర్ రూరల్ ప్రదీప్ కుమార్ లు వున్నారు.

## గాలి వానకు రోడ్లపై విరిగిపడ్డ చెట్లు

### ఏమాత్రం పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ఘట్ కేసర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** శనివారం రాత్రి కురిసిన గాలివానకు ఘట్కేసర్ లో అక్కడక్కడ చెట్లు రోడ్లపై విరిగిపడ్డాయి. రోడ్లపై విరిగిపడ్డ చెట్లను మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తొలగించకుండా మాకేంటి అన్న ధోరణిలో చూసి చూడనట్లు వదిలేయడంతో ఆదివారం వాహనదారులకు, పాదాచారులకు రోడ్లపై తీవ్ర అంతరాయం కలిగిందనిస్థానికులు ఆగ్రహం వ్యక్తపరిచారు. సంబంధిత అధికారులు అత్యవసర సమయాలలో అలర్ట్ గా ఉండాల్సిపోయి మాకేం పట్టిందన్న చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు అత్యవసర సమయాలలో సానుకూలంగా స్పందించి విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భగత్ సింగ్ స్పూర్తితో మతోన్మాదంపై పోరాడుదాం

### సిపిఐ(ఎం) నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు




**వైరా, మార్చి 23 (నిఘా న్యూస్):** జీవితాన్ని ప్రేమిస్తాం, మరణాన్ని ప్రేమిస్తాం, మేం మరణించి ఎర్రపూల వనంలో పూలై పూస్తాం. ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం, నిప్పురవ్వల మీద నిదురిస్తాం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి పిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ స్పూర్తితో మతోన్మాదంపై పోరాడుతామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి సభలో పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ "నన్ను చంపవచ్చు, కాని నా ఆలోచనలను చంపలేరు", "నా రక్తం వృథా కాదు, నా మృత్యువు వృథా కాదు, నా నెత్తురు కోనేరులో నవలోకం వికసిస్తుంది" అంటూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ కెరటం భగత్‌సింగ్ దేశమాత విముక్తి కోసం విజయమో వీర మరణమో అంటూ స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. వారు ఇచ్చిన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం నేడు ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందని అన్నారు. భగత్ సింగ్ భారతీయ సమాజంలో పెరుగుతున్న మతతత్వ స్వభావాన్ని విమర్శించిన నాస్తికవాదని, లౌకికతత్వం, సోషలిజం కోసం పోరాడుతున్న నేటి తరానికి భగత్ సింగ్ గొప్ప స్పూర్తి అని, కుల, మత తత్వాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలకు యువత కలిసి రావాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంతో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల, వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, చింతనిప్పు నరసింహారావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహనరావు, హరి వెంకటేశ్వరావు, మల్లెంపాటి రామారావు, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కామినేని రవి, గుమ్మా నరసింహారావు, రాచబంటి భత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, మోత్కూరు వెంకటేశ్వరావు, మేడా శరభంది, కారుమంచి జయరాజు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్.మజీద్ బి, షేక్.సైనాబీ, షేక్.రేహణ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజమే భగత్ సింగ్ ఆశయం

- భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చేందుకు యువత ముందుకు రావాలి
- సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 94వ వర్ధంతి సభ



**జగంపేట, మార్చి 23 (నిఘా న్యూస్):** జగ్గంపేట భగత్ సింగ్ నగర్ లో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజుగురు సుఖదేవుల 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు జగ్గంపేట భగత్ సింగ్ నగర్ లో 94 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం దుర్గాప్రసాద్ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.సత్తిబాబు, పి.వెంకట్ నాయుడు పార్టీ జిల్లా నాయకులు ఎం. యేసు గంట బాలరాజు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎం.దుర్గాప్రసాద్ మట్లాడుతూ దేశం స్వతంత్రం, సమ సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజుగురు సుఖదేవుల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన అన్నారు వారి ఆశయ సాధన కోసం పనిచేయటమే వారికి అర్పించిన నిజమైన నివాళని వారన్నారు సామ్రాజ్యపదాన్ని మతోన్మాదాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని దేశాన్ని విదేశానికి తాకట్టు పెడుతున్న భారత పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను దారాదత్తం చేస్తూ సామ్రాజ్యవాదుల అనుకూల చట్టాలు తీసుకొచ్చి రైతులను రోడ్డుపైకి నెడుతుందని దేశ భవిష్యత్తును కాలరాస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతు కూలీలు కార్మికులు మేధావులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దార్ల వీరభద్రరావు గడ్డం వరలక్ష్మితాతపూడి చిన్నారి నక్క గంగ రాజాల రాజమ్మ గుర్రాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అవురిపూడి గ్రామంలో భగత్ సింగ్ కు ఘన నివాళులు



**మొవ్వ, మార్చ్ 23 (నిఘా న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం ఉరి కంబాలు ఎక్కిన భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్,సుఖ్ దేవ్, రాజ్ గురు, 94వ వర్ధంతిని అవురిపూడి గ్రామంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మొవ్వ మండల సిఐటియు వైస్ ప్రెసిడెంట్ ఏనుగ శ్రీనివాసరావు (కొండ), భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థి విద్యార్థులతో కలిసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, సాయికుమార్, బాబి, దామోదరం, మణికంఠ, విక్రం, అశోక్, నారాయణ, వెంకట దుర్గారావు, మాగంటి శ్రీను, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు యధావిధిగా కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్

### కలెక్టర్ పి.ప్రశాంతి



**కోరుకొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం మార్చి 24 వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్, డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్, మండల కేంద్రంలో ఉదయం 10. నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.

# బ్రాహ్మణలను ప్రభుత్వం అన్నివిధాల ఆదు కుంటుంది

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి, మార్చి 23 (నిఘా న్యూస్):** బ్రాహ్మణలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఆలయాల ట్రస్ట్ బోర్డుల పాలకమండళ్ళ నియామకంలో: అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణున్ని నియమిస్తామని ఆయన తెలిపారు. ఏపి బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంక్షేమ సేవా సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం శ్రీనివాస మంగాపురంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డిలు పాల్గొన్నారు. కపిలతీర్థం వద్ద అపరకర్మలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి తీసుకురాగానే టిటిడి, అటవీ అధికారులతో మాట్లాడి పరిష్కరించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శాశ్విత అపరకర్మ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అటువంటి ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. యువగళంలో యువనాయకులు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన విధంగా వేద విద్యను అభ్యసించిన బ్రాహ్మణ నిరుద్యోగులకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. భగవంతునికి భక్తునికి మధ్య వారధి అర్చకులని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చెప్పారు. దూపదీప నైవేద్యానికి నోచుకోలేని ఆలయాల కోసం టిటిడి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆలయాల నిధులను ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని ఇదే తన అభిమతమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన పంచాంగాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూర్వాశుల రామస్వామి, ప్రధానకార్యదర్శి ములుగు కిరణ్ కుమార్, మల్లెం రంగనాథ శర్మ, శీను స్వామి, కాకుమాను సిద్ధాంతి, కోడూరు గౌతమ్ శర్మ, ఆలూరు సాయి విజయ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజకీయ జీవితం టీడీపీతోనే ప్రారంభమైంది

### తెలంగాణలో రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే

### టిడిపి నేతలు డాక్టర్ రామనాథం, శేఖర్ బాబు



**మధిర, మార్చి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ జీవితం టీడీపీతోనే ప్రారంభమైందని కేసీఆర్ టిడిపిలో ఎన్నో పదవులు అనుభవించి టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని విమర్శించడం సిగ్గుచేటు అని ఖమ్మం జిల్లా టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు అన్నారు.ఆదివారం టిడిపి ముఖ్య నాయకులు సమావేశం టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రామనాథం,శేఖర్ బాబు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ లో పొత్తు లేకపోతే చంద్రబాబు గెలిచేవారు కాదని అన్న కెసిఆర్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నందమూరి తారక రామారావు,చంద్రబాబు నాయుడు పాలనలో తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల్లో ఏ స్థాయిలో అభివృద్ధి జరిగిందో కెసిఆర్ నీకు తెలియదా అని ప్రశ్నించారు.తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత టిడిపిదే అన్నారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో ఎన్డీఏ దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మార్నీడు పుల్లారావు,మాదల నరసింహారావు,మేడిపల్లి రాణి,కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు,పాశం రామనాథం,మేడ వెంకటేశ్వరావు,వనమా వెంకటి,సట్టు వెంకటేశ్వర్లు, మేడేపల్లి కిషోర్,బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి







### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, మార్చి 23 (నిఘా న్యూస్):** నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ సంస్థ నేతృత్వంలో నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తుల స్వీకరణ హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖదిగ్గజసంస్థ ఫాక్స్ కాన్ నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వేతర ఉద్యోగాల భర్తీకి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించేందుకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా నాన్ ఐటీ ఉద్యోగాల భర్తీకి హైదరాబాద్ లోని ప్రముఖ మ్యానుఫ్యాక్చర్ సంస్థతో మొదలు మహిళా నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో ఐటీ ఫార్మా ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించి ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమకొండలోని యువతులకు మొదటగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన డాక్టర్ నాయిని గోదారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిని బృందాన్ని ఎమ్మెల్యే నాయిని అభినందించారు. వరంగల్ పరిసర ప్రాంతాల యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధి బృందాన్ని ప్రత్యేకంగా హనుమకొండ వరంగల్ జిల్లా నిరుద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ కల్పనలు జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధి ఆనందం కుమార్ పరమేష్ పార్వతి వాగ్దేవి కాలేజ్ అధినేత దేవేందర్ రెడ్డి యువతులు పాల్గొన్నారు.

## వరంగల్ లో రోడ్డు ప్రమాదం: ఇద్దరి మృతి

**వరంగల్, మార్చి 23 (నిఘా న్యూస్):** హసన్ పర్తి పెద్ద చెరువు మూల క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదం టూవీలర్ ను ఢీ కొన్న టిప్పర్ లారీ తీవ్ర గాయాలతో దుర్గం పవన్ పొతు మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి హసన్ పర్తి నుండి సీతంపేటకు వెళ్తుండగా ఘటన. హనుమకొండ కరీంనగర్ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న హసన్ పర్తి పోలీసులు మృతదేహాలను వరంగల్ ఎంజీఎం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# మార్షల్ ఆర్ట్స్ తో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

### శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి



**శ్రీకాళహస్తి, మార్చ్ 23 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్నంలోని సరోజిని కళ్యాణ మండపంలో కెనీ షిటో ర్యూ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో కరాటి బెల్ట్ ఫీడింగ్ ఈ యామినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి,సీఐ గోపి, వెంకటేశ్వర్లు, రవి నాయక్, తిమ్మయ్య, కరాటే కోచ్ ధనుష్ కమిటీ మెంబెర్లు సతీష్,సురేష్,గౌతమ్ తల్లిదండ్రులు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. అనంతరం బెల్ట్ ఎగ్జామినేషన్, బాక్సింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు చేసిన విన్యాసాలని అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించారు. డిఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు కరాటే లోని బెల్ట్ ఫీడింగ్ కార్యక్రమం చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఒక స్థాయి నుంచి ఇంకొక స్థాయికి రంగుల రూపంలో గుర్తించటం అని తెలిపారు. ప్రస్తుతం బ్లూ నుంచి టు గ్రీన్ రంగు కి విద్యార్థులను అప్గ్రేడ్ చేస్తారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల విద్యార్థులు చురుకు తనము పెరుగుతుందని, శారీరకద్రఢత్వము, మానసిక ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఇప్పుడు ఉన్న తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్లు అలవాట్లు చేయకుండా విద్యార్థులను ఇలాంటి క్రీడల్లో అలవాటు చేస్తే వాళ్ళ భవిష్యత్తు బాగుంటుందని కోరారు.



బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ఆదివారం కొమురెల్లి మల్లన్న గుడిలో ఎమ్మెల్సీ కవితను కలిసిన ఉప్పల్ కురుమ సంఘం కార్యదర్శి బండారి మంజుల, కురుమ మహిళా కార్యదర్శి కేమిడి ఇందిర, కురుమ గొరిగే నాగమణి, కురుమ ముత్యంగారి లత కురుమ తదితరులు పాల్గొన్నారు.

- కొమురవెల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):

## సీఎంఆర్ఎఫ్ ను అందజేసిన ఎమ్మెల్యే సతీమణి



అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన జనసేన పార్టీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి.

- కోరుకొండ, మార్చి 23 (నిఘా న్యూస్):

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు కదిలిరావాలి

జై సంవిధాన్ జిల్లా సదస్సులో ఖమ్మం ఎంపీ రామసహాయం



**కొత్తగుడెం, మార్చి 23(నిఘా న్యూస్):** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందని,రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసి రావాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కొత్తగూడెంలోని కెసిఓఎ క్లబ్ లో జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ జిల్లాస్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలిపారు.ఆనాడు స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ సే అని,ఈనాడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ పై ఉందని కాంగ్రెస్ కార్యకర్తలంతా సైనికుల్లా పోరాడుదామని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుండి బయట అడుగు పెడితేనే..

# విజయం వరిస్తుంది

- ఫాక్స్ కాన్ కంపెనీలో నాలుగు వేలమంది మహిళలకు ఉద్యోగాలు
- ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, మార్చ్ 23 (నిఘా న్యూస్):** సిద్దిపేటలో మహిళల కోసం నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు. హరీష్ రావు జీవితంలో ఎవరైనా సరే మొదటి అడుగుతోనే జీవితం ప్రారంభమవుతుంది. ఉద్యోగం పెద్దదా చిన్నదా ఈ ఉద్యోగం కోసం హైదరాబాద్ దాక వెళ్లాలా అనే అనుమానాల నుంచి బయటకు రావాలి. అనుభవంతో చెబుతున్నా ఎన్నో విజయ గాధలు విని చూసి మాట్లాడి చెబుతున్నా. ఇంట్లో నుంచి అడుగు బయటకు పెట్టి కష్టపడిన వారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారు. సమాజంలో విజయం సాధించిన వారు ఎవరైనా సరే ఇంట్లో నుండి అడుగు బయటపెట్టి జీవితాన్ని ప్రారంభించిన వారే.ఎదగాలి పైకి రావాలనే పట్టుదల పెరుగుతుంది బయటకు వచ్చినప్పుడు. ఇంట్లో ఉంటే పోటీ ప్రపంచాన్ని అర్థం చేసుకోలేము. ఫాక్స్ కాన్ కంపెనీ దేశంలోనే కాదు ప్రపంచంలోనే ద బెస్ట్ కంపెనీ.ఇక్కడ పనిచేసే వారందరూ మహిళలే. సేఫ్టీ ఉంటుంది. ఉద్యోగ భద్రత ఉంటుంది. భోజనం ఉంటుంది. మంచి కంపెనీలో ఉద్యోగం ఉంటుంది. కొన్ని రోజులు అక్కడ పని చేసిన తర్వాత అక్కడ వచ్చిన అనుభవంతోనే మళ్లీ మీరు ఇంకొక అడుగు ముందుకు వేస్తారు. మీరు జీవితంలో ఎదుగుతారు. పని చేసుకుంటూ కూడా డిస్టెన్స్‌లో చదువుకోవచ్చు. పోటీ పరీక్షలు రాసుకోవచ్చు. మహిళలు కూడా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటున్నారు. మహిళల మీద గృహహింస, భర్తతో ఇబ్బంది అని అత్తమామలతో ఇబ్బంది అని ఇలాంటి వార్తలు వింటుంటాం. ఆర్థికంగా మహిళ తన కాళ్ళ మీద నిలుచున్నప్పుడు మీరు సమస్యలను ఎదిరించగలుగుతారు ప్రశ్నించగలుగుతారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మీరు చదువుకోవాలనుకున్నా చదువుకోలేని వారు ఉంటారు.ఉద్యోగం చేస్తూ మీరు చదువుకోవచ్చు. మీ కాళ్ళపై మీరు నిలబడవచ్చు. నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి.రాష్ట్రంలో చాలామంది పోటీ పడుతున్నారు కానీ సిద్దిపేట యువతకు అవకాశం కల్పించాలని వారిని రిక్వెస్ట్ చేసి తీసుకొని వచ్చాను. సిద్దిపేట యువత ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకొని అందిపుచ్చుకుంటారని ఆశిస్తున్నా. అందులో ఉన్న నాలుగు వేల ఉద్యోగాలు మహిళలకు ఇస్తున్నారు.

## బిఆర్ఎస్ ర్యాలీలో అపశృతి

- బుల్లెట్ బైక్ ఢీకొని మహిళ కానిస్టేబుల్‌కు గాయాలు
- గాయపడ్డ పద్మజను పరామర్శించిన కేటీఆర్





**కరీంనగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్ సభలో అపశృతి చోటు చేసుకుంది. సభ ప్రారంభానికి ముందు బీఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీలో కరీంనగర్‌లోని కోతి రాంపూర్‌కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు బుల్లెట్‌తో ర్యాలీలో బీభత్సం సృష్టించాడు. బుల్లెట్ బైకును రేస్ చేస్తూ జనం పైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో అక్కడే విధులు నిర్వహిస్తున్న పద్మజా అనే కానిస్టేబుల్‌పై ఎక్కించాడు. దీంతో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడటంతో పాటు ఆమె కాలు విరిగింది. దీంతో అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్‌ను పట్టుకుని బుల్లెట్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ పద్మజను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. చికిత్సకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని, ఆయన హామీ ఇచ్చారు ఆమె ఆరోగ్య పరి స్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జయంతి

వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అంబర్‌పేట, మార్చ్ 23(నిఘా న్యూస్):** సంఘర్ జాతి సంఘ్ విద్యానగర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తిలక్ నగర్ ఉదయ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి బండారు దత్తాత్రేయ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృత, పద్మ, వెంకటరెడ్డి, బిజెపి నాయకులు గౌతమ్ రావు, కన్నె రమేష్ యాదవ్, వనం రమేష్, కిషోర్ ముదిరాజ్, యశ్వంత్, సంఘర్ జాతి సంఘ్ విద్యానగర్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, చైర్మన్ ప్రభు రాజ్, వైస్ చైర్మన్ సురేష్, సభ్యులు కిషోర్, రవి, కే.లక్ష్మణ్ ప్రసాద్, హీరాలాల్, విష్ణు, రేఖ రాణి, రాణి, గీత, అనిత, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు వరకు మెట్రో రైలు విస్తరణ

- ఆరోభిందో సహకారంతో ఏడు నియోజకవర్గాలకు ఏడు అంబులెన్సులు
- ఘనంగ ఎంపీ రఘు నందన్ రావు జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి, మార్చ్ 23(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని మెదక్ బిజెపి ఎంపి రఘు నందన్ రావు అన్నారు. ఆదివారం తన 59వ జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రహదారిపై జరిగే ప్రమాదల్లో అత్యవసర సేవలు అందించేందుకు ఏడు అంబులెన్సులను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఈ అంబులెన్సు కోసం పూర్తి సహకారం అందించిన ఆరోభిందో యాజమాన్యానికికృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వోదెల మాణిక్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రజలకు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన తరువాత చేసిన పనులు వివరించారు. సంవత్సర కాలంలో పటాన్ చెరువు వరకు మెట్రో రైలు,నవోదయ పాఠశాల సాధించారని తెలిపారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, సుధాకర్ మాట్లాడుతూ తిరుపతి వెళ్ళినప్పుడు ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫారసు లేఖలు తీసుకోనటువంటి టిటిడి దేవస్థానం రఘునందన్ రావు చొరవతో తెలంగాణ నాయకుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే తన జన్మదినోత్సవం సందర్భంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉచితంగా అంబులెన్స్ లను అందజేయడం జరుగుతుందని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది జిల్లా నాయకులు అంబదాస్ వీర కృష్ణారెడ్డి పట్టణ నాయకులు గొర్రిల్ల శివలింగం ఉషన్న గారి శ్రీశైలం విజయ్ కుమార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య



**మద్దూర్, మార్చి 23 (నిఘా న్యూస్):** తండ్రి మందలించడని కొత్తపల్లి మండలం గోకుల్ నగర్ గ్రామానికి చెందిన కావలి సాయికుమార్ (22) సూసైడ్ చేసుకున్నాడు. తండ్రి రాములు మందలించాడని మనస్థాపం చెంది క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయినాడు. అతని తల్లి కావాలి భీమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## రాములోరి వేడుకలకు రానున్న సీఎం రేవంత్

- వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం
- అంచనాకు మించి భక్తులు హాజరయ్యే అవకాశం
- భారీ ఏర్పాట్లు చేయండి
- భద్రాచలం శ్రీరామనవమి వేడుకలపై మంత్రి పొంగులేటి సమీక్ష
- హాజరైన ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్




**భద్రాచలం, మార్చి 23 (నిఘా న్యూస్):** ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు.స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్దమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరు కానున్న నేపథ్యంలో పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు గుర్తించేలా అబ్బాయిలను పెంచండి

- మహిళలను గౌరవించేలా అవగాహన కల్పించాలి
- సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యాలయం ప్రారంభం

**పంజాగుట్ట, మార్చి 23 (నిఘా న్యూస్):** సమాజంలో బాలికల భవిష్యత్తుకు రక్షణ నిస్తూ, వారికి భరోసాను ఇద్దామని ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ అన్నారు. అదివారం ఎర్రమంజిల్‌లో సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యాలయాన్ని చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యె బక్కిని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సమాజంలో బాలికలు, మహిళలపై రోజురోజుకు అఘాయిత్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయన్నారు.

నేటి సమాజంలో అమ్మాయిలను ప్రతి తల్లిదండ్రులు ధైర్యంగా పెంచాలన్నారు. అబ్బాయిలను కూడా బాధ్యతగా, ఆడపిల్లలను గౌరవించాలనే పెంచాలని అన్నారు. సేవ్ ద గర్ల్ చైల్డ్ నుంచి ఆడపిల్లల రక్షణపై అవగాహన కల్పిస్తూ, వారి భద్రత కోసం పాటు బడాలన్నారు. అనాది కాలం నుంచే మనం భూమిని మాతగా పూజిస్తూ వస్తున్నామని, మనిషి మనుగడలోని ప్రతి సంధర్భంలో మహిళలే ప్రముఖ పాత్ర అన్నారు. మగజాతికి జన్మనిచ్చిన మహిళలకు మనమెంతో రుణపడి ఉన్నామని, అలాంటి మహిళలను మనం నిత్యం గౌరవిస్తూ వారి ఉన్నతికి పాటు



పడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కళింగ కృష్ణ, డా.స్రవంతి, డాక్టర్ చక్రపాణి, సౌజన్య, గీత, స్వప్న, అపర్ణ, శరణ్య, సునిత, హిమబిందు, పద్మజ, కొమటి రమేశ్ బాబు, బి.రాజేశ్, గంగాధర్, హరి ప్రకాశ్, కొన్నె దేవేందర్, జంగయ్య, కొక్కుల ప్రశాంత్, నరేశ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com